


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 249 | ది. 10-12-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులు

● ప్రజా ప్రతినిధులు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి ● సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధి సాధ్యం
● డీఆర్సీ సమావేశంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**పార్వతీపురం, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** జిల్లాలో ప్రజాప్రతినిధులు, జిల్లాయంత్రాంగం, అధికారుల సమిష్టి కృషి, సహకారంతో జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 33 శాతం గిరిజనులు ఉండే ఈ ప్రాంతం పూర్తిగా పేదరికం జిల్లా అని తెలిపారు. ఇటువంటి జిల్లాకు ఇన్చార్జ్ మంత్రిగా బాధ్యత తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. పదవులు, అధికారం శాశ్వతం కాదని, పదవీ కాలంలో చేసిన మంచి పనులే ప్రజల మదిలో చిరస్తాయిగా మిగిలిపోతాయని మంత్రి ఉద్బోదించారు. అందరి సహకారం, మంచి చేయాలనే తపన, చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. అభివృద్ధి చెందిన ప్రాంతాలపై దృష్టి సారించడం కన్నా,స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ కనీస మౌలికవసతులు లేని గ్రామాలపై దృష్టి సారిస్తే కొంత సార్ధకత ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. జిల్లాలో ఇప్పటికీ చాలా గ్రామాలకు రహదారి సదుపాయం లేదని, ఆరోగ్యం బాగాలేకపోతే డ్లో మోతలు తప్పకపోవడం విచారకరమన్నారు. త్వరలో అన్ని మండలాల్లోని రోడ్లు సదుపాయం లేని గ్రామాలను గుర్తించి, రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే తన ముందున్న ధ్యేయమని అన్నారు. ఇందుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి ఆటో లేదా అంబులెన్సు వెళ్లేలా వసతులు కల్పిస్తామని, వీటితో పాటు ఇతర కార్యక్రమాలపై దృష్టి సారించాల్సి ఉందని, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సహకరిస్తే కొంతవరకైనా మార్పు తీసుకురాగలననే నమ్మకం తనకు ఉందని ఇంచార్జి మంత్రి స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని, ఇందుకు అవసరమైన నిధుల కోసం అన్ని ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై సమీక్షించుకుంటూ, జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభించి నిలిచిపోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశల వారీగా చేపడతామని అన్నారు. ముఖ్యంగా మధ్య, చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాపై అవగాహన వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి సమావేశాలు నిర్వహించడం వలన స్థానిక సమస్యలు కూడా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. గిరిజన ప్రాంతం ఎక్కువగా



ఉన్నందున ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ వహించి కొద్ది రోజుల్లోనే శాశ్వతంగా గుర్తుండిపోయే పనులను చేపడతామని మంత్రి వివరించారు. పార్వతీపురం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశం జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు కె. అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి, ట్రైకార్ చైర్మన్ బొరగాం శ్రీనివాసులు, ఎంఎల్సీలు ఇందుకూరి రఘురామ్, పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు బోనెల విజయచంద్ర, నిమ్మక జయ కృష్ణ, పార్వతీపురం మునిసిపల్ చైర్మన్ బి. విజయగౌరి, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్వి.మాధవరెడ్డి, జేసీ ఎస్.ఎస్. శోభిక, సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి తదితరులు భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లాలో 15 మండలాలకు గాను 37 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( పీహెచ్సీలు ) 24/7 ఉన్నాయని, రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున ఆరోగ్య కేంద్రాలు ఉండటం గమనార్హమని పేర్కొన్నారు. ఇక్కడ అవసరమైన పీహెచ్సీలు ఉన్నప్పటికీ, అందులో వైద్యులు, సదుపాయాలు, మందులు ఉండాలని, రోగులు వస్తే ఆదరించే పరిస్థితి ఉండాలని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పీహెచ్సీలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, వైద్యులు, మందులు, అంబులెన్సులు వంటి సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. రక్తహీనత లోపం జిల్లాలో ఎక్కువగా ఉందని, దీనిపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆరోగ్యం బాగాలేకపోతే డ్లో మోతలను నివారించేందుకు ప్రతి గ్రామానికి రానున్న రెండేళ్లలో రహదారి సౌకర్యం కల్పిస్తామని, ఇందుకు అవసరమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న ఐదేళ్లలో ప్రధానమంత్రి సుజల యోజన పథకం కింద ప్రతి ఇంటికీ తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గత ఐదేళ్లలో చాలావరకు నష్టం జరిగిందని, ఇతర రాష్ట్రాల్లో లక్షా ఏభై వేల కోట్ల వరకు నిధులు వెచ్చిస్తే, గత ఐదేళ్లలో రాష్ట్రంలో 2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసారని మంత్రి గుర్తుచేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మిషన్ మోడ్ లో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలనే కృత నిశ్చయంతో ఉన్నారని, ఈ పథకం కింద రానున్న ఐదేళ్లలో జిల్లాలోని ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తామని తెలిపారు. జిల్లాలో ఝంజావతి, తోటపల్లి, వంశధార, ఇతర నీటి వనరులు ఉన్నాయని, వాటి ద్వారా సమగ్రంగా తాగునీటిని ఉపయోగించుకొని మన్యం జిల్లా తొలి స్థానంలో నిలవాలని, ఆ బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఇవన్నీ పూర్తయితే జిల్లాకు ప్రధాన సమస్య తీరుతుందని అన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం వర్షాలపై ఆధారపడాల్సి వస్తుందని, ఝంజావతికి అంతరాష్ట్ర సమస్య ఉందని, ఆ సమస్యను పరిష్కరించు కోగలిగి, ఎత్తిపోతల పథకాలపై దృష్టి సారిస్తే జిల్లాలో సాగునీటి సమస్య తీరుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. జిల్లాలో రెండు ఐటిడీఏలు ఉన్నప్పటికీ గత ఐదేళ్లలో పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, మన ప్రభుత్వంలో ఐటిడీఏలు కోలాహలంగా ఉండేవని, వాటికి పునరుజ్జీవం తీసుకువస్తామని మంత్రి చెప్పారు. లాభసాటి ఉద్యానవన పంటలతో పాటు పండ్ల పరిశ్రమలను స్థాపించి మరింత అధిక లాభాలు ఆర్జించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇక్కడ జీడీ, మామిడి, పైనాపిల్ వంటి పండ్ల రసాల తయారుచేసే పరిశ్రమలను నెలకొల్పాలని, ఇందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించి ఎంఎస్ఎంఈ లను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు.ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు తక్కువగా ఉన్నారని, పూర్తి స్థాయి అధికారులు కూడా లేరని, అందువలన అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉన్నందున, దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని మంత్రి వివరించారు. రూ. 850 కోట్లతో గుంతలు లేని రహదారుల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని, ఈ పనులన్నీ సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుంది: రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన ఈ రోజు (డిసెంబర్ 9) చరిత్రలో నిలిచిపోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ఎన్నో ఏళ్ల అవహేళనకు గురైందని చెప్పారు. రాష్ట్ర సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉన్న రోజుల్లో అందరూ 'టీజీ' అని రాసుకున్నామని, వాహనాలు, కార్యాలయాల మీద కూడా అదే రాసుకున్నామని చెప్పారు. కానీ, గత ప్రభుత్వం మాత్రం 'టీజీ' అక్షరాలు కాదని, టీఎస్ అని పెట్టి ప్రజల మనోభావాలను దెబ్బతీసిందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం. ఉద్యమ రోజుల్లో ఎక్కడ విన్నా.. 'జయ జయహే తెలంగాణ' వినిపించేది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ గీతానికి గౌరవం దక్కలేదు. అందుకే మేం 'జయజయహే తెలంగాణ'ను రాష్ట్ర గీతంగా ప్రకటించాం. పదేళ్లపాటు తెలంగాణ తల్లి వివక్షకు గురైంది. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నాం. ఎందరో కవులు, కళాకారులు ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారు. తమ పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించారు. వారిని గుర్తించాల్సిన అవసరం ఉంది. అందుకే అమరవీరుల స్తూపం రూపశిల్పి ఎక్కా యాదగిరిని సన్మానిస్తున్నాం. ఆయనకు 300 గజాల స్థలం, రూ. కోటి నగదు బహూకరిస్తున్నాం" అని సీఎం తెలిపారు.

**తొలి ప్రకటన వచ్చింది ఈ రోజే: భట్టి విక్రమార్క:** డిసెంబర్ 9వ తేదీకి ఎంతో ప్రత్యేకత ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఇస్తున్నట్లు కేంద్రం నుంచి తొలి ప్రకటన డిసెంబర్ 9నే వచ్చిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నాం, కానీ, ఆ ఆకాంక్షలు మాత్రం గత పదేళ్లు నెరవేరలేదని చెప్పారు. "ప్రజలు తొమ్మిదిన్నరేళ్ల నిర్బంధాల మధ్య గడిపారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టి అతలాకుతలం చేశారు. భారీ అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించాం. రైతు రుణమాఫీ కింద రూ.21వేల కోట్లు ఇచ్చాం. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాన్ని ఇచ్చారు. భారీ అప్పుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పదేళ్లపాటు విద్యార్థుల డైట్ ఛార్జీలను గత ప్రభుత్వం పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత డైట్ ఛార్జీలను ఒకేసారి 40శాతం పెంచాం. గురుకులాలకు కూడా గత ప్రభుత్వం సరైన భవనాలు నిర్మించలేదు" అని భట్టి అన్నారు.

## నడిరోడ్డు పైనే మమ్మల్ని అడ్డుకోవడం సమంజసమా?: మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** సీఎం రేవంత్- అదానీ ఫొటో ముద్రించిన టీషర్టులతో వెళ్లిన తమను అసెంబ్లీలోకి అనుమతించకపోవడంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ గేటు వద్ద నిరసన కొనసాగించారు. అదానీ-రేవంత్ బొమ్మ ఉన్న టీషర్టులతోనే లోపలికి వెళ్తామని తేల్చి చెప్పారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ పార్లమెంట్‌కు రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు అదానీ ఫొటో ఉన్న టీషర్టులు ధరించి వెళ్లారన్నారు. "లగచర్ల ప్రజల తరఫున నిరసన తెలిపేందుకు సభకు వెళ్తున్నాం. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల తరఫున పోరాడతాం. నడిరోడ్డుపైనే ఎమ్మెల్యేలను అడ్డుకోవడం సమంజసమా? అదానీకి కాంగ్రెస్ నేతలు దాసోహం అంటున్నారు. అదానీ-రేవంత్ బంధాన్ని బయటపెడతాం. పోలీసులను అడ్డుపెట్టుకొని సభకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ నేతలు దిల్లీలో కుస్తీ..గల్లీలో దోస్తీ కడుతున్నారు. ఆ పార్టీ దుర్మార్గ వైఖరికి వ్యతిరేకంగా అసెంబ్లీలో నిరసన తెలుపుతాం"అని చెప్పారు.

**రాహుల్‌కు ఒక నీతి.. రేవంత్‌కు మరో నీతా?: హరీశ్‌రావు:** కేటీఆర్‌పై కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ అదానీ ఫొటో ఉన్న టీషర్టులు ధరించి కాంగ్రెస్ నేతలు పార్లమెంట్‌కు వెళ్లారు. దిల్లీలో రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ నేతలు ఆ టీషర్టులు వేసుకుని వెళ్తే మీకు ఫర్వాలేదు. రాష్ట్రంలో మేం నిరసన తెలుపుతూ టీషర్టులు ధరిస్తే మీకు ఇబ్బందేంటి? రాహుల్‌గాంధీకి ఒక నీతి..రేవంత్‌రెడ్డికి మరో నీతి ఉంటుందా? కాంగ్రెస్ పార్టీకి ఒక సిద్ధాంతం లేదా? రాష్ట్రంలో దుర్మార్గ, అరాచక పాలన సాగుతోంది. ప్రజలు, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు యత్నిస్తున్నారు. సభలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేయాలని ఎవరైనా ఉద్యమాలు చేశారా? కొత్తగా రూపొందించిన విగ్రహంలో బతుకమ్మను తొలగించి చెయ్యి గుర్తు పెట్టారు. అలా చేయడం తెలంగాణ మహిళలను కించపరచడమే. రాష్ట్ర ప్రజలకు ఇది అవమానమన్నారు.

## ఏపీ రాజ్యసభ అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్యను ప్రకటించిన బీజేపీ

● ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు ● పార్టీలో చేరిన ఆర్.కృష్ణయ్యకు సముచిత గౌరవం ఇచ్చిన బీజేపీ ● ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి రాజీనామా చేసిన కృష్ణయ్య



**హైదరాబాద్, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** వైసీపీని వీడి బీజేపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యకు ఆ పార్టీ సముచిత గౌరవాన్ని ఇచ్చింది. ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కృష్ణయ్యను బీజేపీ ప్రకటించింది. గతంలో ఆయన వైసీపీ తరపున రాజ్యసభకు వెళ్లారు. ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి, వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. మరోవైపు హర్యానా నుంచి రేఖాశర్మను, ఒడిశా నుంచి సుజిత్ కుమార్ ను రాజ్యసభ అభ్యర్థులుగా బీజేపీ నాయకత్వం ఎంపిక చేసింది. వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వాలకు ఆర్ కృష్ణయ్యతో పాటు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావులు కూడా రాజీనామా చేయడం తెలిసిందే. మోపిదేవి, బీద మస్తాన్ రావు టీడీపీలో చేరారు.

## రెండుసార్లు ప్రధానమంత్రి పదవిని సైతం త్యజించిన త్యాగశీలి సోనియా గాంధీ

● కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78 వ జన్మదినం సందర్భంగా కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు గొల్లు కృష్ణ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 2004, 2009 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో యూపీఏ ప్రభుత్వం ఘన విజయం సాధించిన అనంతరం అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం యూపీఏ చైర్ పర్సన్ గా ఉన్న సోనియా గాంధీని కేంద్రంలో అధికారాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించగా , దేశంలోనే ప్రముఖ ఆర్థికవేత్త అయినా మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు ప్రధానమంత్రిని చేసి దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిన ఘనత మన సోనియా గాంధీకి దక్కుతుందని కొనియాడారు.. అఖిలభారత జాతీయ కాంగ్రెస్ కి అత్యధికంగా ఏకధాటిగా 19 సంవత్సరాలు అధ్యక్షురాలుగా పనిచేసి సంక్షోభంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చుక్కానిలా మారారు.. దేశంలోనే అత్యంత శక్తివంతమైన మహిళా నాయకురాలలో సోనియాగాంధీ ఒకరని, యావత్ దేశ రాజకీయాలను శాసించిన ధీర వనిత అని, ఆమె ప్రస్థానంలో ఎందరో రాజకీయ కురువృద్ధులను సమర్థవంతంగా ఢీకొట్టారని తెలియజేశారు.. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా కానీ సమాచార హక్కు చట్టం ప్రవేశ పెట్టడం ద్వారా గాని యూపీఏ ప్రభుత్వంలో ఆమె ఎన్నో చారిత్రాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని తెలియజేశారు. ఒక ప్రధానికి కోడలుగా, ఒక ప్రధానికి భార్యగా ఉండి అత్తయ్య ఇందిరాగాంధీని భర్త రాజీవ్ గాంధీ హత్యలను చూసి కూడా తట్టుకొని దేశం కోసం దేశ ప్రజల కోసం నిలబడ్డారు కొడుకు అది తెలియజేశారు తనయుడు రాహుల్ గాంధీని రెండు పర్యాయాలు ప్రధానమంత్రి చేసే అవకాశం ఉన్నా కూడా దేశ ప్రగతి కోసం దేశాభివృద్ధి లక్ష్యంగా మన్మోహన్ సింగ్ ని ప్రధాని చేసిన సాహసోపేత నిర్ణయం భారతదేశంలో ఎప్పటికీ మర్చిపోలేదు.. ఏళ్ల తరబడి బ్రిటిష్ వారి కబంధహస్తాల లో మగ్గిపోతున్న భారతదేశాన్ని దేశ ప్రజలని విముక్తి చేయటం కోసం.. స్వాతంత్రం సాధించటం కోసం స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీని మరల అధికారంలో కి తీసుకు రావాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబంలో నుంచి వచ్చిన రాహుల్ గాంధీని.. మత విద్వేషాలతో రగిలిపోతున్న తరుణంలో ఈ దేశంలో శాంతిని నెలకొల్పడానికి తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తున్న రాహుల్ గాంధీని దేశ ప్రజలు ప్రధాని చేయవలసిన అవసరం ఉంది అని, సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా ప్రజలకు జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు, కార్యకర్తలకు గొల్లు కృష్ణ పిలుపునిచ్చారు.

## ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలి

● పీఎం సూర్య ఘర్ కార్యక్రమం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలి ● స్పెషల్ డ్రైవ్‌తో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి ● లబ్ధి పొందేందుకు ఆన్‌లైన్లో తేలిగ్గా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు ● విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన (సౌర విద్యుత్) పథకం అమలుతో జిల్లాలోని ప్రతి ఇల్లూ సూర్య ఘర్ కావాలని.. ఆర్థిక చేయూతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కీలకమైన ఈ పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం-జిల్లాస్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశం జరిగింది. ఇందులో ఏపీ సీపీడీసీఎల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పాటు వివిధ ఏజెన్సీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 13న గౌరవ ప్రధాని ప్రారంభించిన పీఎం సూర్యఘర్ ద్వారా ఇంటి పైకప్పుపై రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని.. అదే విధంగా వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాల సాధనకు పునరుత్పాదక ఇంధన వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ప్రధానమని, ఈ నేపథ్యంలో పీఎం సూర్యఘర్ రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని సూచించారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన రూ. 1,02,000ను తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. వినియోగ అవసరాన్నిబట్టి 1కేడబ్ల్యూ, 2కేడబ్ల్యూ ప్యానళ్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. తొలుత ఇతరుల్లో స్ఫూర్తినింపేలా స్వయం సహాయక సంఘాల మహిళలుబీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, వివిధ శాఖల ఉద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా తోడ్పాటునందించాలన్నారు. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల నేపథ్యంలో పీఎం సూర్యఘర్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

**అయిదు ఆదర్శ సౌర గ్రామాల గుర్తింపు:** జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి కమిటీ (డీఎల్‌సీ) సమావేశంలో జిల్లాలో బూదవాడ (జగ్గయ్యపేట), వెల్వడం (మైలవరం), పరిటాల (కంచికచర్ల), కంభంపాడు (ఎ.కొండూరు), షేర్ మహమ్మద్ పేట (జగ్గయ్యపేట) గ్రామాలను ఆదర్శ సౌర గ్రామాలుగా గుర్తించారు. దేశంలో సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా అయిదు వేలకు పైబడి జనాభా ఉన్న గ్రామాలను గుర్తించి, ఆదర్శ సౌర గ్రామాల కాంపొనెంట్‌ను అమలుచేస్తున్నారు. ఈ గ్రామాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగంలో పోటీతత్వాన్ని పెంచి, త్వరితగతిన 100 శాతం లక్ష్యాన్ని చేరుకున్న గ్రామాలకు రూ. కోటి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుంది. సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, నోడల్ అధికారి ఎం.భాస్కర్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి, ఎన్ఆర్ఈడీసీఏపీ కోఆర్డినేటర్ మురళి, ఏపీసీపీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీఐ కొత్త గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా

**న్యూఢిల్లీ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్ గా 2018 డిసెంబరు 12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు.

## నవ ఆవిష్కరణలకు వేదిక.. పాలీటెక్ ఫెస్ట్

● కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రాజెక్టులు ● రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు

**విజయవాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** నవ ఆవిష్కరణలకు పాలీటెక్ ఫెస్ట్ ఓ గొప్ప వేదిక అని.. యువ మెదళ్ల నుంచి వచ్చిన కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా విద్యార్థుల ప్రాజెక్టులు ఉన్నాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు అన్నారు. సోమవారం విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలీటెక్ ఫెస్ట్-2024ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ జేడీ వి.పద్మారావు.. ఎస్‌బీటీఈటీ కార్యదర్శి జీవీ రామచంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీ పద్మారావు మాట్లాడుతూ రీజనల్ పాలీటెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అయిదు ప్రభుత్వ, 10 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 129 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. కళాశాలలో చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు ఆచరణ రూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రియల్‌టైమ్ టెక్నాలజీస్‌కు సంబంధించి ప్రాక్టికల్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు దోహదం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.విజయసారథి, వివిధ విభాగాధిపతులు, వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**● ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ**



**కాకినాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 43 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని,సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీసు స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని,ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి,సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎంజెవి భాస్కర రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్.యూ.జే. జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

**● జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారెడ్డి**



**కడప,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** దేశంలోనే అతి పెద్దది, దశాబ్దాలుగా పాత్రికేయుల సంక్షేమం కోసం పనిచేస్తున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశాలు డిసెంబర్ 11, 12, తేదీల్లో విజయవాడలో జరగనున్నాయనీ జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి రాజారెడ్డి తెలిపారు. ఎన్ .యూ. జే. కి అనుబంధంగా రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) వీటిని నిర్వహిస్తుందని లిరాష్ట్ర ఉపాధ్యక్షులు సి. రాజారెడ్డి, జిల్లా నాయకులు చీర్ల చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు..లిజాప్ రాష్ట్ర అధ్యక్షుడు పున్నమ రాజు, ప్రధాన కార్యదర్శి యుగంధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో డిసెంబర్ 11వ తేదీ ఉదయం 10:30 గంటలకు విజయవాడ కనకదుర్గమ్మ వారధి పక్కనే ఉన్న విజయవాడ క్లబ్ లో జరిగే ఈ సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె రఘురామకృష్ణంరాజు ముఖ్యఅతిథిగా హాజరవుతారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కె పార్థసారథి ప్రధాన ఉపన్యాసం చేస్తారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , బిజెపి పక్ష నేత పి విష్ణుకుమార్ రాజులు, అతిథులుగా హాజరుకానున్నారనీ వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో నేత ఏ విద్యాసాగర్, ఎన్ యూ జే జాతీయ అధ్యక్షులు రాస్ బిహారి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ తివారీ , కోశాధికారి అరవింద్ సింగ్, జాతీయ ఉపాధ్యక్షులు శివకుమార్, తదితరులు పాల్గొననున్నారు. దేశవ్యాప్తంగా 20కి పైగా రాష్ట్రాల నుంచి ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరై దేశవ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి తీర్మానాలు చేస్తారని తెలిపారు. కావున పాత్రికేయులందరు ఈ సమావేశాలను హాజరై విజయవంతం చేయాల్సిందిగా లిజాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారెడ్డి కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ని భుజస్కంధాలపై వేసు కొన్న వీరవనిత సోనియా గాంధీ -బొర్రా కిరణ్

**● మైలవరం పట్టణంలో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు**



**మైలవరం,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ పార్టీ ని తమ భుజ స్కంధాలపై వేసుకొని ముందుకు నడిపించిన వీరవనిత సోనియా గాంధీ అని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. మైలవరం పట్టణంలోని బోస్ బొమ్మ సెంటర్ లో మాజీ ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78 వ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా బొర్రా కిరణ్ స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం బొర్రా కిరణ్ మాట్లాడుతూ సోనియా గాంధీ ఏఐసీసీ అధ్యక్షురాలు గా పనిచేసి ఎన్నో ఘన విజయాలు సాధించారన్నారు.త్యాగాలకు మారు పేరు సోనియా గాంధీ కుటుంబం అని, వారి కుటంబానికి ఈ దేశం ఎప్పుడూ ఋణపడే ఉంటదని అన్నారు.అత్త ఇందిరా గాంధీ మరియు భర్త రాజీవ్ ల ను పోగొట్టుకొని కూడా ఏ మాత్రం భయ పడకుండా పార్టీ ని సమర్థవంతంగా నడిపిన వీరవనిత అని కొనియాడారు. రెండు సార్లు ప్రధానిగా అవకాశం వచ్చి నా ఆమె కానీ,వారి కుటుంబం నుంచి కానీ ఆ పదవిని చేపట్టకుండా మన్మోహన్ సింగ్ కి అవకాశం ఇచ్చిన త్యాగమూర్తి అని అన్నారు.ఇప్పుడు కూడా యావత్ వారి కుటుంబం మొత్తం పార్టీ కోసం పనిచేయటం అభినందనీ యమన్నారు.వారిని స్ఫూర్తిగా తీసుకోని ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పనిచేయాలని పిలిపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ కార్యదర్శి పోతురాజు ఏసు దాస్, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్ ,శీలం రామకృష్ణ, దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరరావు , అన్నవరపు దుర్గారావు, మసనం సుధాకర్, అక్కల ప్రసాద్,చెరుకు ఆనందరావు,పోతురాజు థామస్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న నందిగామ ఏసిపి దంపతులు...



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమిత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ఆదివారం దర్శించుకున్న నందిగామ ఏసీపి తిలక్ దంపతులు, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు ఏ ఈ ఓ లు తిరుమలేశ్వర రావు., ఉమా పతి.అమ్మవారి దర్శనం అనంతరం అమ్మవారి శేష వస్త్రం తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు మార్రెబోయిన . సూరిబాబు అందజేశారు, ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు, పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ సి యమ్ చర్చ్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**విజయవాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** రానున్న క్రిస్టమస్ సందర్భంగా మొగల్రాజపురంలోని ఫాతిమా దేవాలయం ఆర్ సి యమ్ చర్చ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఫాథర్ యమ్.ప్రకాష్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఫాథర్ యమ్.ప్రకాష్ మాట్లాడుతూ.. పండుగల యొక్క గొప్పతనాన్ని తెలియచెప్పాలనే ఉద్దేశంతో సెమి క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ ను ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారాని అన్నారు. ఈ చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతో అలరించాయని చిన్నారులను అభినందించారు. వివిధ వేషధారణలో చిన్నారులు ముచ్చట గొలిపేలా ఉన్నారని కొనియాడారు,వివిధ వేషధారణలతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సెమీ క్రిస్టమస్ కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా పిల్లల్లో ఐకమత్యం, మతసామరస్యం ఏర్పడుతుందన్నారు, ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి , దేవాలయం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిస్టర్ టేకులమ్మ , ఫ్రాన్సిస్, సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జ్ రాజ్ కుమార్, సంఘ పెద్దలు , మరియ దళ సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయానికి 10000 రూపాయల విరాళం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** బాపులపాడు శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేరిట గన్నవరం నియోకవర్గం మీడియా కోఆర్డినేటర్ గరికపాటి శివశంకర్ రూ.10వేలు విరాళం అందించారు. బాపులపాడు దాసాంజనేయ స్వామి ఆలయంలో ఫిబ్రవరి నెలలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు.

# వేల్పుల కు శుభాకాంక్షలు తెలిపిన దళిత యువకులు..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పెనుగంచిప్రోలు గ్రామం కు చెందిన దళిత నేత వేల్పుల. రవికుమార్ నియమించడం తో వారికి శుభాకాంక్షలు తెలియజేయుటకు అనిగండ్లపాడు గ్రామస్తులు,యువకులు. కిసరి చందు, కోట రవి, కలకోట అశోక్, నాగేల్లి గోపి, మూసుకు వీరబాబు, విజయవాడ కు చెందిన గోగుల కృష్ణ. చినికేల. గురవయ్య. గోగుల. గోపాలకృష్ణ. బుజ్జి. గోపి తదితరులు వచ్చి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.

# సారా కేసుల్లో ఐదుగురు పాత ముద్దాయిలపై బైండోవర్



**మైలవరం,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలోని రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన 5 గురు పాతముద్దాయిలని మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు చేయటమైన ఎక్సైజ్ సీఐ జె.శ్రీనివాస్ సోమవారం తెలిపారు. బైండోవర్ అయిన వరిలో ఉప్పతల బాబూ రావ్ (రెడ్డిగూడెం), చింతిరాల కుమారి (రెడ్డిగూడెం),నాగుల కుమారి (రెడ్డిగూడెం), పెదగమల్ల వెంకటేశ్వరమ్మ (రెడ్డిగూడెం),భరోధ్ చిన్ని (సిద్ధార్థనగర్ తండా) ఉన్నారని వెల్లడించారు.

# విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి - ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్...





**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు. కె.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన భౌతిక శాస్త్ర మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలోముఖ్య అధితి గాఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె జలజ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జిల్లేపల్లి సుధీర్ బాబు, జిల్లేపల్లి సుదానంద్ వితరణతో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం నాడు గ్రాండ్ పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. చదువుతోపాటు క్రమశిక్షణ పై కూడా దృష్టి సారించాలని చెప్పారు. మెటీరియల్ తయారుచేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ఎం శ్రీనివాసరావును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు ముక్కా.సత్యనారాయణ నిర్వాహకులుగా వ్యవహరించారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జామా మోహన్ రావు, సొంగా ప్రసాద్ లు మిద్దె శ్రీనివాసరావును సత్కరించారు. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.జలజ మరియు సుధీర్ బాబు, సుధాకర్, ఎస్ఐ అర్జున్, తెలుగు రైతు సంఘం నాయకులు నూతలపాటి కృష్ణ ,పచ్చల సునీల్ కుమార్ వేగినేటి రమణ, రాము మాస్టారు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



**గుంటూరు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా, యడ్లపాడు మండల కేంద్రంలో గల లూథరన్ ఉన్నత పాఠశాలలో 1978వ సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గుంటూరులో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు యడ్లపాటి వెంకటరమణమూర్తి, అలోకం హరిబాబు ,పుసులూరి రంగాచార్యుల సారథ్యంలో, తోటి విద్యార్థుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోపూరి ప్రభావతి అధ్యక్షత వహించారు. తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు, గురువులు ఐన జోసఫ్ మాస్టారు ,రాజారావు, కృపావరం,వినతి టీచర్ లను ఘనంగా సన్మానించారు .పలువురు విద్యార్థులు పాల్గొని నాలుగున్నర దశాబ్దాల క్రిందటి బాల్య విషయాలను గుర్తుచేసుకొని పరవశించారు. ముత్యాలరెడ్డి,పోపూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి రథోత్సవం..



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారికి ఆదివారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రదోత్సవం లో భక్తులు ఆలయ అధికారులు వేద పండితులు,అర్చకులు పాల్గొని విజయవంతం చేయడమైనది.

# ఆర్జీయుకేటీ నూజివీడు విద్యార్థుల ఘనత




**నూజివీడు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ఆర్జీయుకేటీ నూజివీడు ఈఈఈ శాఖకు చెందిన ఇన్నోవిటెక్స్ బృందం 2024 స్మార్ట్ ఇండియా హ్యాకథాన్లో స్మార్ట్ ఆటోమేషన్ సమస్యా ప్రకటనపై ప్రాజెక్ట్ రూపొందించి దేశవ్యాప్తంగా 500 జట్లలో మొదటి 5 జట్లలో ఎంపికైంది. ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సర విద్యార్థులైనలి డి. శ్రావంతి, ఎం. యశస్విని, బి. దివ్య, మూనూరు చంద్ర సిద్ధార్థ, కె. మనోజ్, డి. లోకేశ్‌లి తమ ప్రతిభతో డిసెంబర్ 12, 13 తేదీల్లో మైసూరులో జరిగే హ్యాకథాన్లో ప్రదర్శన ఇవ్వనున్నారు. బృందానికి మార్గనిర్దేశకులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సుబ్బి నాయుడు వ్యవహరిస్తున్నారు. ఈ విజయాన్ని గుర్తించి డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్ సాంద్ర, ఈఈఈ హెచ్ఓడీ శ్రీమతి శ్రావణి కనక కుమారి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం ఆర్జీయూకేటీ నూజివీడు ప్రతిష్టను దేశవ్యాప్తంగా మరింత స్థిరపరచింది.

# అనధికార ప్లాట్లకు రెగ్యులేషన్ అవకాశం

**● మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు**



**నందిగామ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** పురపాలక సంఘం పరిధిలో ఉన్నటువంటి అనధికార ప్లాట్లను రెగ్యులేషన్ చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు ఈనెల 5వ తేదీన మెమో నెంబర్ 1426943/ఎం 2/2023, ఎల్ ఆర్ ఎస్ కింద అవకాశం కల్పించినందున సద్వినియోగం చేసుకోవలసిందిగా మునిసిపల్ కమిషనర్ ఈవి రమణబాబు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వారు విడుదల చేసిన ప్రకటనలో లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం ద్వారా పురపాలక సంఘం పరిధిలో ఉన్నటువంటి అనధికార లేఔట్లను తక్షణమే క్రమబద్ధీకరించుకోవలసినదిగా కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కాకినాడలో ఐనటి శ్రీలీల సందడి

**● జెసి మాల్ ప్రారంభం**





**కాకినాడ, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కాకినాడలో సినీ నటి శ్రీలీల సందడి చేశారు. ఆమె రాక కోసం ప్రేక్షకులు,అభిమానులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఆమె ఆదివారం కాకినాడ మెయిన్ రోడ్లో జేసీ మాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె షాపింగ్ మాల్ మూడంతస్తులు తిరిగి వివిధ రకాల చీరలు, వివిధ రకాల ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం శ్రీలీల మాట్లాడుతూ కాకినాడ రావడం తనకు చాలా సంతోషంగా ఉందని గతంలో కూడా ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. షాపింగ్ మాల్ సందర్శించానని ఇక్కడ రకరకాల ఉత్పత్తులు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ప్రత్యేక తగ్గింపులు సరసమైన ధరలు అందిస్తున్న షాపింగ్ మాల్లో దుస్తులు కొనుగోలు చేయాలని సూచించారు. నటి శ్రీలీలను చూసేందుకు ప్రేక్షకులు అభిమానులు భారీ ఎత్తున హాజరయ్యారు.

# మానవ హక్కుల దినోత్సవం 2024

**● సెక్స్ వర్కర్ల భవిష్యత్తు ప్రజలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై ఆధారపడి ఉంది**




**విజయవాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** వ్యభిచారం ఒక హింస, దోపిడీ, దుర్వినియోగ వ్యవస్థగా గుర్తించబడాలి, ఇది మహిళలు మరియు బాలికల గౌరవాన్ని, సమానత్వాన్ని దూరం చేస్తుంది అని విముక్తి అధ్యక్షురాలు అపూర్వ అన్నారు. “సెక్స్ వర్కర్ల హక్కులు, భవిష్యత్తు, ఇప్పుడే” అనే అంశంపై మాట్లాడుతూ, వ్యభిచారం మహిళలను వస్తువులుగా మార్చేస్తుందని, వివక్ష మరియు హింసను ప్రోత్సహిస్తుందని ఆమె చెప్పింది. సాంప్రదాయ పితృస్వామ్య విధానాలు, ఆర్థిక అసమానతలు, మరియు గ్లోబలైజేషన్ వంటి అంశాలు మరింత మాదిరి మహిళలను దోపిడీ చేయడానికి దారితీస్తున్నాయని ఆమె వివరించారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా, విముక్తి మరియు హెల్ప్ సంస్థలు విజయవాడలో వంబే కాలనీ లో భాదిత మహిళలు తో ఈ రోజు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, సెక్స్ వర్కర్ల మరియు ట్రాఫికింగ్ బారిన పడిన భాదిత మహిళల హక్కుల గురించి అవగాహన కలిగించారు. వాస్తవంగా వ్యభిచారం మానవ హక్కుల ఉల్లంఘనలకు దారి తీస్తుందని అపూర్వ పేర్కొన్నారు, దీని కారణంగా మహిళలు హింసను, సమాజంలో వివక్షత ఎదుర్కొంటూ, మెరుగైన మానసిక ఆరోగ్య వైద్యం పొందడంలో పూర్తిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 1.33 లక్షల మంది సెక్స్ వర్కర్లు ఉన్నారు. వీరి జీవితాలు స్థిగ్మా మరియు హింసలతో నిండిపోయి ఉన్నాయి. అధ్యయనాలు వెల్లడించిన ప్రకారం, 88% మందికి ఆరోగ్యం, నివాసం, మరియు విద్య వంటి అవసరాలను పొందడంలో వివక్ష ఎదురవుతోంది. కుటుంబ సభ్యులు, బంధువులు మరియు పొరుగు వారితో ఏర్పడే స్థిగ్మా వీరిని మరింత ఒంటరిగా మారుస్తోంది. హింస కూడా విస్తృతంగా ఉంది. 60% సెక్స్ వర్కర్లు హింసను అనుభవిస్తున్నట్లు నివేదించగా, దీని ప్రధాన కారణాలు కస్టమర్లు, భాగస్వాములు మరియు భర్తలుగా ఉన్నాయి. 40% మందికి సరైన వైద్య సేవలు అందడం లేదు, మరియు వారు మానసిక ఒత్తిడి, డిప్రెషన్, మరియు ఆందోళన వంటి సమస్యలతో పోరాడుతున్నారు. సెక్స్ వర్కర్ల పిల్లలు 15వేల మందికి పైగా పిల్లలు విద్యను పొందడంలో అవరోధాలను ఎదుర్కొంటున్నారు. అపూర్వ మాట్లాడుతూ సెక్స్ వర్క్ కు ఆర్థిక స్వావలంబన మరియు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు వేలుగా కమ్యూనిటీ ఆధారిత పునరావాసం కలిపించి సామాజిక మరియు ఆర్థిక శక్తివంతమైన కార్యక్రమాలు అవసరమని ఆమె ప్రభుత్వం ను కోరారు. విముక్తి వైస్ ప్రెసిడెంట్ రాజిని మాట్లాడుతూ బాధితుల రక్షణ మరియు పరిహార పథకాలను బలోపేతం చేయాలని సూచించారు. బాధితుల జీవిత అనుభవాలను ప్రతిబింబించే విధానాలను అభివృద్ధి చేయడంలో బాధితుల ఆధ్వర్యంలోని సంస్థల భాగస్వామ్యం కీలకమని ఆమె చెప్పారు. విముక్తి జాయింట్ సెక్రెటరీ మౌనిక మాట్లాడుతూ సెక్స్ వర్కర్ల హక్కుల కోసం అందరి సహకారం అవసరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పభుత్వం దేశంలో ఒక మోడల్ గా ఆంధ్రప్రదేశ్ లో కమ్యూనిటీ ఆధారిత పునరావాసం ఏర్పాటు చసి సమాజంలో భాదిత మహిళలకు కూడా అందరి మహిళలు వలే సమానత్వం మరియు న్యాయానికి నిలువుటద్దంగా నిలవగలదని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రంలో హెల్ప్ సంస్థ రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ భాస్కర్ రావు, శక్తి ప్రాజెక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఈశ్వరి తో పాటు షుమారు 50 మంది భాదిత మహిళలు పాల్గొన్నారు..

# "ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు"



**అడ్డగూడూర్: డిసెంబర్ 9 (వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాయిని, ఏఐసీసీ అగ్ర



నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను అడ్డగూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి, కేట్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సోనియాగాంధీ చొరవతో సాధ్యమైందన్నారు. ఆమె జన్మదినాన్ని ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి మల్లేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేడే అంబేద్కర్, యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నేరటి కుమార్, గూడేపు పాండు, టీపీసీసీ నాయకులు గూడేపు నాగరాజు, రాష్ట్ర నాయకులు చేడే మహేందర్, ఆజీంపేట గ్రామశాఖ అధ్యక్షుడు కన్నెబోయిన లింగస్వామి, అలువాల శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండి షకీల్, సుంకరబోయిన అఖిల్, వంటేపాక బాలరాజు, యాదగిరి, ఎలుక సైదులు, గండెల రవి, ఇటికాల గణేష్, బుడుగుండ్ల రవి, మందుల వెంకటేష్, వంగూరి నరేష్, నసీర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...

## ముఖ్య అతిథులుగా హాజరైన మైనంపల్లి, కాల్వ సుజాత,హరి వర్ధన్ రెడ్డిలు...



**కూకట్ పల్లి,డిసెంబర్9(వార్తాప్రభ):** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ మూసాపేట బోయిన్పల్లి డివిజన్ల లో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్వ సుజాత, మైనంపల్లి హన్మంతరావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. మూసాపేట్ లో నాయకులు సునీల్ యాదవ్ మరియు తూము వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాలు పెన్నులను రమేష్ చేతుల మీదుగా పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన వ్యక్తిగా సోనియా గాంధీ ప్రజల నిరాజనాలు అందుకుంటున్నారన్నారు. తెలంగాణ చరిత్రలో సోనియా కి ఓ ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరిసతీష్ రెడ్డి,యాదగిరి, డివిజన్ నాయకులు మరియు మహిళ నాయకురాలు బ్లాక్ అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తల్లి సోనియా గాంధీ.

◆ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి,డిసెంబర్9(వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజపాలన సాగుతుంది.సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం.తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,ల తో కలిసి పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. సోమవారం సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు .సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని వారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై సోనియమ్మ నినాదాలు చేసిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మరియు మహిళలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగినా.. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన త్యాగశీలి.సోనియా గాంధీ అని గుర్తుచేశారు,సోనియాగాంధీ జన్మదినము,తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని,సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెరిపేటి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..




# మాజీ సర్పంచ్ యేసురత్నం సస్పెండ్ నుఉపసంహరించుకోవాలి

■ తక్షణమే యేసు రత్నంను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవాలి ■ చిన్న పడిశాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మనవి



**అడ్డగూడూర్: డిసెంబర్ 08 (వార్త ప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిన్న పడిశాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ యేసురత్నం సస్పెండ్ ను ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం చిన్న పడిశాల గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ యేసురత్నం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్ సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాడు. సీనియర్ నాయకుల్ని ఏ కారణం లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి బలమైన కారణం ఏంటో తెలపాలన్నారు. లేనియెడల తమ తప్పు తెలుసుకొని తక్షణమే కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు . ఇట్టి విషయంపై ఎమ్మెల్యే మందుల సామేలు ఆలోచించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని లేనియెడల 40 కుటుంబాల నుంచి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో స్వతగా పోటీ చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో చిన్న పడిశాల మాజీ ఉపసర్పంచ్ తీగల సికందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ పూలపల్లి యాదవ రెడ్డి,ముసుకు బిక్షం రెడ్డి, మొర్రి లింగయ్య, సూడుది చిన్నగట్టయ్య, సూడిది పెద్దగట్టయ్య, అల్లే సుధాకర్, సుక్క యాదగిరి, సుక్క ఇస్తారి , మూసుకు మల్లారెడ్డి, సూడిది లింగయ్య, మారోజు బ్రహ్మాచారి, కాటి చంద్రయ్య, అల్లే భిక్షమయ్య, అల్లే నారాయణ,తీగల మల్లారెడ్డి, శాఖపురం యాదగిరి,లింగయ్య,పాపయ్య, నరసయ్య, సోమిరెడ్డి, కిష్టయ్య, అనిల్, బుక్షమయ్య, యాదగిరి, రాంనర్సయ్య, రామచంద్రయ్య, సుందరయ్య, ఇస్తారి కిష్టయ్య, మహేష్ హరీష్, అవిలయ్య, రాజారాం, ఉపేందర్, రెడ్డి, చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో నవంబర్ బొగ్గు ఉత్పత్తి!!

◆ ఆశాజనకంగా లేని అండర్ గ్రౌండ్ బొగ్గు ప్రొడక్షన్ ◆ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం ◆ వేడుకలు నేపథ్యంలో ముందుగా మహిళలకు వివిధ పోటీలు ◆ ఆర్జీవన్ ఎస్.ఓ. టు జి.ఎం. గోపాల్ సింగ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రికార్డు స్థాయిలో నవంబర్ బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వివరాలను వెల్లడించారు సింగరేణి ఆర్జీవన్ ఎస్.ఓ. టు జి.ఎం. గోపాల్ సింగ్. ఈ మేరకు సోమవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నవంబర్ మాసపు బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత, సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల వివరాలను ఎస్.ఓ. టు జి.ఎం. తెలియజేశారు. నవంబర్ మాసంలో ఓపెన్ కాస్ట్ 5 ప్రాజెక్టు ద్వారా 130 శాతం, జీడికే ఒకటి, మూడు, రెండు, రెండు ఏ, లెవెన్ ఇంక్లైన్ భూగర్భ గనుల ద్వారా 69%, మొత్తంగా కలుపుకొని 114% బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు మొత్తంగా 90 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈనెల 19వ తేదీన గృహశోభ, 20వ తేదీన దీపాలంకరణ, 21వ తేదీన ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనాలనుకునే ఆసక్తిగల మహిళలు జిఎం కార్యాలయంలో గల సేవా సమితి కార్యాలయంలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏజిఎం ఆంజనేయులు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను క్లుప్తంగా వివరించారు. పర్సనల్ డిపార్ట్మెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్ బాబు జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. మీడియా సమావేశంలో డివైజియం ధనలక్ష్మి భాయ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు, సబ్ ఇంజనీర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార కేంద్రంగా రామగుండం డివిజన్!!

◆ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు శరవేగంగా ◆ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం ఎమ్మెల్యే, నగర మేయర్ సహకారంతో వ్యాపార కేంద్రంగా రామగుండం డివిజనును తీర్చి దిద్దుతున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు సోమవారం డివిజన్లో నిర్మితమవుతున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు కార్పొరేటర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నేడు స్లాబ్ నిర్మాణం జరిగిందని, శరవేగంగా అధికారుల, నాయకుల సహకారంతో నిర్మాణ పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆశాభాగం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీవి 6అబద్ధాలు... 66మోసాలు!!

◆ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ ప్రభుత్వం ◆ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేని అసమర్ధ ప్రభుత్వం ◆ జిల్లా బిజెపి అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి




**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** కాంగ్రెస్ 6అబద్ధాలు, 66మోసాలతో గద్దెనెక్కి ఏడాది పాలన గడుస్తున్నా ఇంతవరకు ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలను చేశారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని తెలిపారు. ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో లబ్ధిదారులకు ప్రజలకు క్లుప్తంగా వివరించే ప్రయత్నం చేయాలన్నారు. గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న రేవంత్ ప్రభుత్వం మోసపూరిత అంశాలను కరపత్రాల ద్వారా పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, పోచం, వెంకటరమణ, రమేష్, సతీష్, భూమన్న, నవీన్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (వార్తాప్రభ)** : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కేకేసి వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలు, పారిశుద్ధ కార్మికుల చీరాల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని కేక్ కటింగ్ చేశారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా. అవిజె జేమ్స్ , డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, పండరి రావు , సంతోష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వర్, బల్ రెడ్డి, అజయ్, నరేందర్ రెడ్డి, వేణు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, బుచ్చి రెడ్డి, అనిల్ రెడ్డి, రహీమ్ , ఖలీమ్, గఫ్ఫార్ , అనిల్ , అరుణ్ ,మహిళ కాంగ్రెస్ నాయకురాలు లలిత , ఫారీన్ ఖాన్ , శ్యామల , శ్రీలత, శైలజ, శరధ, వెంకటలక్ష్మి, లతా, అశ్విని కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# సోనియమ్మ చలవ వలనే తెలంగాణ సిద్ధించింది!!

◆ ప్రజల కోసం ఇచ్చిన మాటకు కట్టుబడిన సోనియాగాంధీ
◆ కాంగ్రెస్ పాలనలో సంతోషంలో అన్ని వర్గాలు
◆ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాన్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** సోనియమ్మ చలవ వలనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అని సంతోషం వ్యక్తం చేశారు గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు పలువురు నాయకులు. అధ్యక్షులు శ్రీనివాస్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..... ప్రజల కోసం ఇచ్చిన మాటకు కట్టుబడిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అత్యంత కీలక పాత్ర పోషించి తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

# పేద ప్రజలకు సంక్షేమ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◆ శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 9 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ లోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ తో కలిసి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణే ప్రథమం... రక్షణే ఎల్లప్పుడూ!!

◆ ఉద్యోగుల సంక్షేమానికి పటిష్ట చర్యలు
◆ నిర్దేశిత లక్ష్యాలతో సంస్థకు ఉజ్వల భవిష్యత్తు
◆ సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: డిసెంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రక్షణే ప్రథమం... రక్షణేఎల్లప్పుడూ అని ఉద్యోగులకు, కార్మికులకు సూచించారు సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు సోమవారం జీడికే ఒకటి, మూడు భూగర్భ గనుల ఆవరణలో 55వ సింగరేణి రక్షణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం ముఖ్యఅతిథిగా హాజరై... రక్షణ జెండాను ఆవిష్కరించి, ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఉద్యోగుల సంక్షేమానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలతో సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. గనుల్లో రక్షణ పరంగా కార్మికులు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి కార్మికుడికి అవగాహన అవసరం అని అన్నారు.

# ఎడిటోరియల్

## అక్కడా.. ఇక్కడా.. అదానీనే హాట్ టాపిక్

నేటి నుంచి తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. రెండు చోట్ల కూడా నేడు ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.పార్లమెంట్ సమావేశాలు ఇప్పటికే కొనసాగుతుండగా... నేటి నుంచి తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. రెండు చోట్ల కూడా నేడు ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ప్రతిపక్షాల నుంచి అధికార పక్షాలకు ఒకేరకమైన నిరసన వ్యక్తమైంది. కానీ.. ఇక్కడ వినూత్న నిరసనలకు తావు ఇచ్చినట్లయింది. కేంద్రం బీజేపీ ప్రభుత్వం మీద కాంగ్రెస్ పార్టీ నిరసన తెలుపుతుంటే.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై మీద బీఆర్ఎస్ నిరసనకు దిగింది. సేమ్.. అదే అదానీ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఒక చోట నిరసన తెలిపితే.. మరోచోట నిరసన ఎదుర్కోవాల్సి వస్తోంది.లోక్‌సభలో అదానీ లంచం ఆరోపణలపై విపక్షాల ఆందోళన కొనసాగుతూనే ఉంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన రోజు అంటే శుక్రవారం నుంచే ఈ టాపిక్ హాట్‌హాట్‌గా సాగుతోంది. కాంగ్రెస్ ఎంపీలు మొదటి రోజే ఈ ఇష్యూపై పార్లమెంట్ బిల్డింగ్ ముందు ఆందోళనకు దిగారు. రాజ్యాంగ ప్రతులను చేతిలో పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తదితర ఎంపీలు పాల్గొన్నారు. 'అదానీ–మోడీ భాయ్ భాయ్' అంటూ ముఖానికి మాస్కులు ధరించి నినాదాలు చేశారు. బిలియనీర్ గౌతమ్ అదానీ ఇష్యూపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ ముడుపుల వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలతో దర్యాప్తు చేయించాలని అన్నారు. అదానీ ముడుపుల వ్యవహారంపై సభలో చర్చ పెట్టాలని ప్రతిపక్ష పార్టీల ఎంపీలందరూ ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.నేడు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అయితే.. అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందే బీఆర్ఎస్ నేతలు కాస్త రచ్చ చేశారు. సమావేశాల్లోకి వస్తుండగానే ఆవరణలో ఉత్కంఠ వాతావరణం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సహా హరీశ్ రావు, మిగితా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీఎం రేవంత్ రెడ్డి, గౌతమ అదానీ ఫొటోలతో కూడిన టీషర్టులను ధరించి అసెంబ్లీకి చేరుకున్నారు. దాంతో ఆవరణలోనే వారిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి నినాదాలు చేశారు. అదానీ, రేవంత్ భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేశారు. దాంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంగా పోలీసులు కేటీఆర్, హరీశ్‌రావులను అరెస్ట్ చేశారు.ఒకేరోజు పార్లమెంట్ వేదికగా, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ వేదికగా ఒకే ఇష్యూపై రచ్చ నెలకొంది. అక్కడ ఇక్కడ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న పార్టీలు అదానీని టార్గెట్ చేస్తూ తమ నిరసనలు కొనసాగించాయి. అదానీకి రేవంత్ సపోర్టు చేస్తున్నారని, అందుకే గతంలో రూ.100 కోట్లు విరాళం ప్రకటించారని బీఆర్ఎస్ ఎప్పటి నుంచో ఆరోపిస్తూ వస్తోంది. ఇక అదే సందర్భంలో కేంద్రంలోని బీజేపీ కాంగ్రెస్ టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తోంది. అదానీకి మోడీ సర్కార్ అండగా నిలుస్తోందని, సంపదనంతా దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. అయితే.. బీఆర్ఎస్ ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్న రేవంత్ వెంటనే అదానీ విరాళాన్ని వెనక్కి ఇచ్చిన విషయం తెలిసిందే. దీని వెనుక కూడా రాహుల్ గాంధీ ఉన్నారని సమాచారం. రాహుల్ చెప్పడం వల్లే రేవంత్ విరాళాన్ని ఇచ్చేశారని ప్రచారం జరిగింది. మొత్తానికి అదానీ అంశం ఇప్పుడు కేంద్రంలోనే కాకుండా.. తెలంగాణ రాష్ట్రంలోనూ హాట్ టాపిక్‌గా నిలిచింది.

## దారపనేని వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న లావు, గుర్రం, దారపనేని



**కనిగిరి డిసెంబర్ 9 వార్తా ప్రభ ప్రతినిధి**దారపనేని చెన్న కృష్ణ (కిష్ణయ్య) ధర్మపత్ని శ్రీమతి అంజమ్మల కుమారుడు అజయ్ కృష్ణ, నరసరావుపేట వాస్తవ్యులు యేనుగంటి వెంకటరావు ధర్మపత్ని శ్రీమతి సీత గార్ల పుత్రిక ప్రగతి ల వివాహ వేడుకలు ఆదివారం రాత్రి గుంటూరులోని శుభం కళ్యాణ మండపం లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు,కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, రాష్ట్ర టిడిపి మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో టిడిపి నాయకులు చిట్టిబాబు, చల్లా కొండయ్య, కొల్లు శ్రీనివాసరావు, దారపనేని జనార్దన్ రావు,ధనియాల గాంధీ, చల్లా అంకయ్య, పచ్చావా వెంగయ్య, తిరి వీధి బాబు,తిరివీధీ రమణయ్య, రామకృష్ణ దారపనేని వారి కుటుంబ సభ్యులు, యేనుగంటి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరై వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## తాకకూడని చోట ఎవరైనా తడిమితే 'డోంట్ టచ్ మీ' అని చెప్పాలి...!

### గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై ఎస్సై చాణిక్య అవగాహన



**కోడూరు, డిసెంబర్ 9 (వార్త ప్రభ)** :ఆడపిల్లలను తాకకూడని చోట ఎవరైనా తడిమితే భయపడకుండా'డోంట్ టచ్ మీ' అని చెప్పాలని, అక్కడ నుంచి వెంటనే వెళ్ళిపో వాలని, జరిగిన విషయాన్ని వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలని, కోడూరు ఎస్సై కే చాణిక్య అన్నారు.సోమవారం లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ పాఠశాల నందు బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికలపై లైంగిక వేధింపులు ,బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కోడూరు నాగరత్నకుమారి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి.

■ కనీస వేతనం అమలు చేయాలి ■ సర్కిల్ వన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ధర్నా




**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పారిశుధ్య ఔట్సోర్సింగ్ కార్మికుల జీతాలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వన్ టౌన్ సర్కిల్ వన్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, నిత్యవసరాలను చెల్లించుకోవాలంటే



జీతాల మీద ఆధారపడి జీవించే పారిశుధ్య కార్మికులు సకాలంలో జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీస వేతనం అమలు చేయకుండానే అరకొర జీతాలతో పనిచేస్తున్న వీరికి ఇవ్వవలసిన జీతాలు కూడా సక్రమంగా చెల్లించకపోతే ఎలా జీవించగలరో ఆలోచించాలని ప్రశ్నించారు. అనంతరం విజయవాడ నగర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా మాట్లాడుతూ ఐదు నిమిషాలు సమయం లేట్ అయినా ఆరోజు విధులలోకి తీసుకొని నిబంధనలతో పనులు చేయించుకుంటున్నారనికానీ జీతాలు మాత్రం సక్రమంగా చెల్లించటం లేదని అన్నారు. సోమవారం 9వ తారీకు వచ్చిన ఇంకా నెల జీతం రాకపోవటం బాధాకరమని అన్నారు. కనీస వేతన చట్టం అమలు చేసి 26 వేల రూపాయలకు పారిశుధ్య కార్మికుల జీతం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కొండా వెంకటేశ్వర్లు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# "షుగర్, బీపి బాధితులు చర్మవ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదు"

■ డాక్టర్ డి. అమర్, చర్మవ్యాధుల వైద్య నిపుణులు




**గుంటూరు సిటీ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దీర్ఘకాల మధుమేహం ,అధిక రక్తపోటు బాధితులలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం వల్ల అనేక సూక్ష్మజీవ చర్మవ్యాధులు ఎక్కువగా వస్తాయని చర్మవ్యాధులు వైద్య నిపుణులు డాక్టర్ డి. అమర్ అన్నారు. స్థానిక బ్రాడిపేటలోని ఎస్. హెచ్. ఓ. భవనంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన చర్మవ్యాధుల శాస్త్రియ అవగాహన సభ,ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ డి. అమర్ పాల్గొని ప్రసంగించారు .సభకు ఎస్ .హెచ్. ఓ అధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ అధ్యక్షత వహించారు .డాక్టర్ అమర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహ బాధితులు స్వేచ్ఛగా అన్ని రకాల ఆహారాలు తీసుకోకపోవడం ,వివిధ రకాల మధుమేహ, రక్త పోటు మందులు వాడటం ,వివిధ రకాల క్రీ ములువాడడం,వయసు కారణంగా రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం జరుగుతుందని,అలాంటి వారిలో పరాన్న జీవ, బ్యాక్టీరియా ,వైరల్, ఫంగస్ వ్యాధులు ఎక్కువగా వస్తాయన్నారు. తామర, క్యాండిడియాసిస్, గోళ్ళ వ్యాధులు ,అంటే గోళ్ళు పుచ్చిపోవటం ,చర్మం పొడి పారిపోవటం, అల్సర్స్ రావడం, నీటి గుల్లలు ,పులిపిర్లు (వాట్స్) సోరియాసిస్ ,పింపుల్స్ ఎక్కువగా వస్తాయన్నారు. ముఖ్యంగా మధుమేహ బాధితుల మెడ వెనుక భాగంలో నల్లగా మారటం జరుగుతుందన్నారు .దీన్నే వైద్యశాస్త్ర పరిభాషలో ఏకాంతోసిస్ నైగ్రికన్స్ అంటారన్నారు. ఇంకా బొల్లి మచ్చలు, లైకెన్ ప్లానస్, టీనియా వర్సికోలార్( సోబి) వంటి సమస్యలు ఎక్కువగా వస్తాయన్నారు .స్వతహాగా ఇవి ప్రాణాంతకం కాకపోయినా జీవన ప్రమాణాలపై అత్యంత ప్రభావం చూపుతాయన్నారు. కొందరిలో సెకండరీ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణమై ప్రాణాంతకం అవుతాయన్నారు. కొన్ని రకాల చర్మ వ్యాధులకు ఎక్కువ కాలం మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు చర్మం పరిరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చర్మం లో ఏదైనా అసాధారణ మార్పులు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. సభాధ్యక్షులు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి .సేవకుమార్ మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్య పరిరక్షణపై శాస్త్రియ అవగాహన కల్పించడం, తద్వారా వ్యాధులను నిరోధించి ఆరోగ్య, ఆర్థిక నష్టాలను అరికట్టాలన్నదే మా సంస్థల లక్ష్యమన్నారు. ఆ లక్ష్యంతోనే ప్రతి నెల రెండవ ఆదివారం ఒక స్పెషలిస్టుతో శాస్త్రీ య అవగాహన సభ, ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు .సభలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ప్రజల ఆరోగ్యం ముఖ్యమన్నారు .అదే ఈ శిబిరాల లక్ష్యమన్నారు. సభానంతరం డాక్టర్ డి.అమర్ చర్మవ్యాధుల బాధితులను పరీక్షించి వైద్య సలహాలు అందజేశారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ సిహెచ్ చైతన్య, ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి. నిర్మల రాణి ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఎన్.సాంబశివరావు,జి. లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అపరిష్కతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

◆ సర్పంచ్ మలినేని శ్రీనివాసులు




**కనిగిరి డిసెంబర్ 9 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం చిలంకూరు గ్రామంలో సర్పంచ్ మలినేని శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మలినేని శ్రీనివాసులు మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల చెంతనే రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహిస్తుందని సర్పంచ్ మలినేని శ్రీనివాసులు పేర్కొన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సుల ద్వారా శాశ్వత పరిష్కారం లభించే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తహసిల్దార్ బి.వి.రమణరావు తెలిపారు. మ్యుటేషన్, భూ సర్వే కు సంబంధించి పలు అర్జీలు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యరసింగు మునలయ్య, ఎంపీటీసీ పిరికిటి వెంకటనారాయణ, తహసిల్దార్ బి వి రామారావు, ఆర్ ఐ మల్లికార్జునరావు, దేవాదాయ శాఖ ఈవో గిరిరాజు నరసింహ బాబు, వీఆర్వో రసూల్ రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




## 6వ డివిజన్ మొగల్రాజపురం లోని ఫాతిమా దేవాలయం ఆర్ సి యమ్ చర్చ్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రానున్న క్రిస్టమస్ సందర్భంగా మొగల్రాజపురంలోని ఫాతిమా దేవాలయం ఆర్ సి యమ్ చర్చ్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఫాథర్ యమ్.ప్రకాష్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఫాథర్ యమ్.ప్రకాష్ మాట్లాడుతూ..పండుగల యొక్క గొప్పతనాన్ని తెలియచెప్పాలనే ఉద్దేశంతో సెమి క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ ను ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారాని అన్నారు. ఈ చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతో అలరించాయని చిన్నారులను అభినందించారు. వివిధ వేషధారణలో చిన్నారులు ముచ్చట గొలిపేలా ఉన్నారని కొనియాడారు,వివిధ వేషధారణలతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సెమీ క్రిస్టమస్ కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా పిల్లల్లో ఐకమత్యం, మతసామరస్యం ఏర్పడుతుందన్నారు, ఈ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి , దేవాలయం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో సిస్టర్ టేకులమ్మ , ఫ్రాన్సిస్, సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జ్ రాజ్ కుమార్, సంఘ పెద్దలు , మరియ దళ సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనాథల పట్ల ఆపద్బాంధవులు వీరు

### వీధుల్లో తిరిగే అనాథలను వెతికి వెతికి పట్టుకొని సేవలు అందజేత





**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సివిఆర్ లైవ్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా( గుణదల చర్చి పక్కన) హోమ్ నిరుపేదలు రోడ్డుమీద తిరిగేవాళ్లను వెతికి వెతికి ఆ హోమ్ కి తీసుకువచ్చి శుభ్రం చేసి వాళ్ళకి భోజనాలు వసతులు కల్పించారు. దివ్యఅంగులు,మానసిక రోగులకు ఆరోగ్యస్థితి బాగా లేని వాళ్ళని ఆ హోమ్ లో ఆశ్రమిస్తున్నారు. సి వి ఆర్ లయన్ క్లబ్ బాధ్యులు ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తాము కూడా మేముసైతం అంటూ ప్రెసిడెంట్ హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ బంగారం, ట్రెజరీ రూపు నాథ్, ఆర్ సి ఏ డాక్టర్ శరాబంధిరావు, వెంకన్న , వెంకటేశ్వరరావు, రమణ, లక్ష్మణరావు, పింగళి వెంకటరమణ, వెంకటేష్ కుటుంబ సభ్యులు వెంకటేష్ మామయ్య వర్ధంతి సందర్భంగా ఈ అనాథల చేయూత కార్యక్రమం నిర్వహించారు. ఇంకా లయన్స్ మిత్రులు కూడా వచ్చి తమ వంతు సహకారం అందించారు.

## కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణం కొరకు స్థలం కోసం వినతి పత్రం



**జగ్గయ్యపేట డిసెంబర్ 9 (వార్తప్రభ)**నియోజకవర్గ కేంద్రమైన జగ్గయ్యపేట పట్టణంలో లైన్స్ క్లబ్ ప్రక్కన మున్సిపల్ స్థలము నందు కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసిన వంగవీటి మోహన రంగా సేవాసమితి సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు కమ్యూనిటీ సభ్యులు చిరకాల కోరిక అయిన భవన నిర్మాణం జరిగితే ఇతర కులస్తులకు కూడా ఉపయోగపడే విధంగా దీన్ని తీర్చిదిద్దుతామని కాపు సంఘం సభ్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో పసుపులేటి శ్రీను, మనోహర్ వట్టెం, చిలుకూరు హరి,గోవిందు. మణికంఠ,ఈమని కిషోర్. ఎర్రంశెట్టి ఆంజనేయులు. గోపి. చిలుకూరు శివ.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి గా పాటించండి

■ ట్రాఫిక్ పోలీసుల విధులకు సహకరించండి
■ జరిమానాలు విధించే అవకాశం మాకు ఇవ్వకండి
■ వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు హితవు

**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి గా పాటించండి, ట్రాఫిక్ పోలీసుల విధులకు సహకరించండి, జరిమానాలు విధించే అవకాశాలు మాకు ఇవ్వకండని వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు హితవు పలికారు. విజయవాడ వెస్ట్ జోన్ పరిధిలో వన్ టౌన్ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిపి రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్సు, ఆటోకి సంబంధించిన పత్రాలు కలిగి ఉండటమే కాకుండా కాకి యూనిఫాం విధిగా ధరించాలి. ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆటోలలో పరిధికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. ప్రతి డ్రైవర్ తమ ఆటోపై సీరియల్ నెంబర్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటో ఎక్కే మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు.మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మద్యం తాగి ఆటోలు నడిపితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ప్రయాణికులు ఆటోల్లో మర్చిపోయిన వస్తువులు దగ్గరలోని







పోలీస్ స్టేషన్ అందజేయాలని లేదా 112 కి కాల్ చేసి తెలపాలని చెప్పారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ.. మైనర్ పిల్లలకు అద్దె ఆటోలు ఇచ్చే ఓనర్లు పైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ రోడ్డుపై ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. అదేవిధంగా కె ఆర్ మార్కెట్, గద్ద బొమ్మ సెంటర్ లో ఆటోలు ఇబ్బడి ముబ్బడిగా నిల్పకుండా వెళ్ళాలని డ్రైవర్లకు సూచించడం జరిగింది. ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్క డ్రైవర్ పాటించాలని అవగాహన కల్పించారు. వందలాది మంది ఆటోడ్రైవర్లు పాల్గొన్నఈ కార్యక్రమం లో వన్ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఎస్ ఐ బి లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అదానిపై కేంద్రం చర్యలు చేపట్టాలి

◆ ఏపీ ప్రభుత్వం అదానితో చేసుకున్నా ఒప్పందలన్నీ రద్దు చేయాలి ◆ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్



**విజయవాడ పశ్చిమ డిసెంబరు 09 (వార్తా ప్రభ ప్రతినిధి)**వ్యాపారవేత్త అదాని అక్రమాలపై విచారణ జరిపేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేసి అతనిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అదాని దుశ్చర్యలను ఖండిస్తూ, అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు తెలపాలని సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాలో ఆయన పాల్గొన్నారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక లెనిన్ సెంటర్‌లో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ అదానిపై గతంలో హిడెన్స్‌బర్గ్ నివేదిక వచ్చిన సందర్భంలో మోదీ కాపాడారని చెప్పారు. ఇప్పుడు అమెరికాలో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నివేదిక వచ్చిన తరువాత నూయార్క్ ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు నమోదు అయిన తరువాత కూడా మోదీ ప్రభుత్వం సిగ్గు లేకుండా అదానికి అండగా నిలుస్తుందని దుయ్యబట్టారు. వేల కోట్ల రూపాయలు లంచాలుగా ఇచ్చి ఒప్పందాలు చేసుకున్నారని వెలుగులోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల్లో రూ.2,100 కోట్లు లంచంగా ఇస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే రూ.1,750 కోట్లు లంచంగా ఇచ్చినట్లు తెలుస్తుందని, దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, అదానికి రాష్ట్రాన్ని దోచిపెడతారని నిలదీశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అయిన తరువాత దీనిపై పరిశీలన చేస్తున్నాం అంటున్నారే తప్ప చర్యలు చేపట్టటం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉండగా అదాని రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని చంద్రబాబు నిడిమాండ్ చేశారు. అలాగే రూ.1750 కోట్లు ముడుపులు ఎవరికి అందాయో వారందని అరెస్టు చేసి జైల్లో పెట్టాలని, కేసులు బనాయించాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రధానిగా ఉన్న పదేళ్ల కాలంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నౌకాశ్రాయాలు, విమానాశ్రాలు, వేలాది ఎకరాల భూమిని అదానికి మోదీ దోచిపెట్టారని విమర్శించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ వనరులను దోచిపెట్టి అదానిని ప్రపంచ కుబేరుడుగా మార్చారని తెలిపారు. రాష్ట్రంలో జగన్ సీఎంగా ఉన్న కాలంలో కృష్ణపట్నం, గంగవరం పోర్టు, సోలార్ ప్రాజెక్టులనీ రాసిచ్చారని వీటన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సీపీఐ శ్రేణులు నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ అదానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. పార్లమెంట్‌లో సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసి అదానిపై విచరణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.........** అదాని కంపెనీల అవినీతి, ఆశ్రిత పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు, అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని తదితర డిమాండ్‌లతో సీపీఐ నిరసన చేపట్టిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజలతో అదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి మోదీ ప్రభుత్వం మెడలు వంచుతామని, ఆ ప్రభుత్వానికి అండగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

**సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.....** స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కష్టపడి సంపాదించుకున్న దేశ సంపదని, ప్రభుత్వ రంగ సంస్థల్కైన విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, నౌకాయానం, జీవిత బీమా, రైల్వే వంటి సంస్థల్ని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందన్నారు. అదాని అవినీతిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించుకోవాలని హితవు పలికారు. ప్రజలపై భారాలు వేసే అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కేవీ భాస్కరరావు, అప్పురబోతు రాములు, కొట్టు రమణారావు, ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు కేఆర్ ఆంజనేయులు, మహిళా సమాఖ్య నగర అధ్యక్షురాలు ఓఉ ఎ భారతి, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి లంకా గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం సాయికుమార్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, తూనం వీరయ్య, కొడాలి ఆనందరావు, దుర్గాసి రమణమ్మ, తమ్మిన దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## "హైవే బస్టాండ్ ని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి

### జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరావు




**జగ్గయ్యపేట డిసెంబర్ 9 (వార్తప్రభ** )గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో 1కోటి 20 లక్షలు రూపాయల నిధులతో హైవే బస్టాండ్ నిర్మాణం చేసి ప్రారంభోత్సవం చేయటం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం వచ్చి గత 6 నెలలు అయినా కూడా హైవే బస్టాండ్ వినియోగంలోకి తీసుకురాని కారణంగా బస్టాండ్ ఆవరణంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలుకు నిలయంగా మారి ,రాత్రిపూట, ప్రయాణం చేసే ప్రయాణికులుకు ఇబ్బంది కలగటం జరుగుతుంది. కావున ఈ కూటమి ప్రభుత్వం వెంటనే ఈ హైవే బస్టాండ్ ముందు తారురోడ్డు, లైటింగ్, మరుగుదోడ్లవాటర్ పైపు లైన్, నిర్మాణ పనులు వెంటనే చేపించి 2025 జనవరి 1 తారీకు లోపు వినియోగంలోకి తీసుకొొచ్చి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని వైస్సార్సీపీ పార్టీ డిమాండ్ చేస్తుంది పనులు చేయని యెడల వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాము. అని తన్నీరు నాగేశ్వరావు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మాజీ టౌన్ పార్ట్ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహరావు, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు,బీసీ సెల్ నాయకులు మండవ శ్రీనివాస్, యసి సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్ ,మాజీ మార్కెట్ డైరెక్టర్ మన్నే అప్పారావు, ఎస్టీ సెల్ నాయకులు లాహెూరీ బద్దు నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరసింహ రెడ్డి, రామారావు, ఉపేంద్ర రెడ్డి, బైరిబోయినా బాబు, మోరే నాగమలేశ్వరావు,తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాలకు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ ను మంజూరు చేయాలి



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత బాలికలు పాఠశాల లో ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ ను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ముస్లిం మహిళలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ లత కు వినతి పత్రం సమర్పించారు.పాఠశాల చైర్ పర్సన్ బాజీ బి, ఆధ్వర్యంలో పేరెంట్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, పాఠశాలలో ఉర్దూ మొదటి భాషా బోధించుటకు స్కూల్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయుటకు కృషి చేయాలని కోరారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లో ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉర్దూ మొదటి భాషకు దూరం అవుతున్నారని,ప్రాథమిక విద్యా సమీపంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ కొండపల్లి 1 నుండి 5వ తరగతి వరకు ప్రథమ భాష ఉర్దూ ఎంచుకొని,ఆరవ తరగతి నుండి వీరికి సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) కొండపల్లి నందు ఉర్దూ ప్రథమ భాష బోధించుటకు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయు పోస్టు లేనందున ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉర్దూ భాష కు దూరం అవుతున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు స్పందిస్తూ తప్పకుండా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టిలో తీసుకువెళ్లి విద్యార్థులకు న్యాయం చేస్తానని తెలిపారు.

# బార్ అసోసియేషన్ న్యాయవాదుల విధుల బహిష్కరణ




**జగ్గయ్యపేట డిసెంబర్ 9 (వార్తప్రభ)**బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనాలోచితంగా ప్రవేశపెట్టిన. న్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ రెన్యూవల్ చేయుటకు 5 వకాలత్ లను తప్పనిసరిగా సమర్పించాలి అను నిబంధనను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల మనోభావాలతో చెలగాటమాడితే తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు,బత్తుల వెంకటరామయ్య ,సామినేని వెంకటేశ్వరావు, గుంటక లక్ష్మి నారాయణ, ఎం . ఆంజనేయులు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, బిక్షమయ్య, గాంధీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసం ఉమెన్స్ త్రైవ్ –రషీదా

◆ స్వస్థలం తిరుపతి జిల్లా గూడూరు.

◆ ప్రస్తుతం కోవైట్ లో ఉద్యోగం



**మచిలీపట్నం,డిసెంబరు 09 (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి పురుషుని ఎదుగుదలకు ఒక మహిళ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందంటారు. తల్లి గానీ, భార్య గానీ, స్నేహితురాలు గానీ ఎవరో ఒకరు తగిన సలహా ఇస్తూ తీర్చిదిద్దుతూ ఉంటారు. అనతి కాలంలోనే వ్యాపారంలో గానీ, కళారంగంలో గానీ, సామాజిక సేవలో గాని రాణిస్తూ ఉంటారు. మరి స్త్రీ ఎదుగుదలకు పురుషుల సహకారం ఉంటుందా? ఉంటే ఏ మేరకు ఉంటుంది? నిస్సహాయురాలైన ఒక మహిళ పురుషాధిక్య సమాజంలో ఎవరి సహాయ, సహకారాలు లేకుండా మనుగడ సాగించగలదా! అది సాధ్యమే అని అంటారు రషీదా. రషీదా – అందమైన పేరు. పరిపక్వత కలిగిన మహిళ. తనను తాను ఎవరి ఆసరా లేకుండా స్వశక్తితో, తన తెలివితేటలతో, పట్టుదలతో, ఎదిగి, స్థిరపడి ఈ సమాజానికి తన వంతు సహాయం చేయాలన్న దృఢ సంకల్పంతో ఉన్న మహిళ. ముఖ్యంగా నిరాశ్రయులైన మహిళలను అన్నివిధాలా ఆదుకుని జీవితంలో ధైర్యంగా నిలబడి, తన వెనుక 'నారీ' శక్తి ఉన్నదన్న స్పృహతో ముందడుగు వేయాలన్న సదుద్దేశంతో "ఉజ్వల భవిష్యత్తు" అనే నామకరణంతో పిల్లలకు ఉద్యోగాల మీద అవగాహనా కల్పించాలి, అనే ఆలోచనతో ముందుకు వెళుతున్నారు. తన ఆలోచనలు కార్యరూపం దాల్చాలి అన్న పట్టుదలతో మహిళల్లో చైతన్యం కలిగించడానికి 'ఉమెన్స్ త్రైవ్' – ఏపీ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ఆ స్వచ్ఛంద సంస్థను 'ఉజ్వల భవిష్యత్' ఆంధ్రప్రదేశ్ డిజిటల్ మహిళలు, అనే పేరుతో మహిళల శక్తివంతమైన భవిష్యత్తు కోసం, మహిళలందరినీ సంఘటితం చేసి వివిధ రంగాలలో శిక్షణనిచ్చి ఆర్థిక స్వాలంబనను కల్పించాలన్న ఆశయం రషీదా ది. అందుకే ప్రథమంగా ఆంధ్రప్రదేశ్ లో 'ఉమెన్స్ త్రైవ్'– ఏపీ పేరుతో సంస్థను స్థాపించి 'ఉజ్వల భవిష్యత్' కార్యక్రమాలను మహిళలతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. 'ఉజ్వల భవిష్యత్' కార్యక్రమం ఉజ్వలంగా విజయవంతం అవడంతో అన్ని వర్గాలకు చెందిన మేధావులు, ఉన్నత ఉద్యోగులు, పెద్ద ఎత్తున మహిళలు సభ్యులుగా చేరుతున్నారు. అరబ్ దేశంలోని కువైట్ లో ఉద్యోగం చేస్తున్న రషీదా బలమైన ఆలోచనలను అర్థం చేసుకున్న వారంతా 'మేము సైతం' అంటూ ముందుకు వస్తున్నారు. అందుకు అందరినీ అభినందించవలసిందే.మహిళలు పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేయడానికి ముందుకు వచ్చారు, ఉజ్వల భవిష్యత్తుకు 'ఉమెన్స్ త్రైవ్' ను స్థాపించడానికి బలమైన కారణం ఏమిటని రషీదా ను ప్రశ్నించగా ఆమె మాటల్లో – తాను చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలు అనుభవించానంది. చిన్న వయసు లో తండ్రి చనిపోవడంతో పదవ తరగతిలో ఉండగానే పెళ్లి చేయడం, , భర్త వ్యసనాలు, ... అజ్ఞానితనం. కుటుంబ బాధ్యతలు తీసుకోని వ్యక్తి గా ఉండడం, జీర్ణించుకో లేకపోయింది.జీవచ్ఛవంగా బతకడం, ఇద్దరు మగ బిడ్డల తల్లి కావడం, పస్తులు, విడాకులు... ఈ స్థితిలో బతికి సాధించాలన్న మొండి పట్టుదల. ఎవరు సహాయం చేయడానికి ముందుకు రాలేదు. పిల్లల భవిష్యత్తును ఆలోచించి అప్పుడే నిర్ణయం తీసుకుంది.,అక్క. వదిన సహాయంతో విదేశాలకు ప్రయాణం అయింది. పిరికితనం కూడదు. కష్టాలు, నష్టాలను భరించాలి. నిస్సహాయులైన మహిళలకు, దగా పడిన మహిళలకు తన జీవితం ఆదర్శంగా నిలవాలని, తాను అటువంటి వారందరికీ మార్గంగా ఉండాలనుకున్నది. పదవ తరగతి వరకు చదువుకున్న రషీదా ఒంటరిగా జీవితంలో వెలుగు కోసం కువైట్ వెళ్ళింది. ఎన్నో... ఎన్నో జీవితానుభవాలు. ఒక రొట్టెతో రోజంతా గడుపుకున్న రోజులు ఎన్నో ఉన్నాయి. ఇంట్లో పాచి పని కూడా చేసింది. బ్యూటి పార్లర్, రోగాలతో మరణానికి దగ్గరగా ఉన్న వారికి సేవలు చేసింది. ఆ తరువాత ఫోటో గ్రఫీ రంగం లో గొప్ప అభివృద్ధి బాట వేసింది. నిద్రలేని రాత్రుల్లో పట్టుదలతో చదువుకుంటూ డిగ్రీ చేసింది. కంప్యూటర్లో నిష్ణాతురాలు అయ్యింది. హిందీ, ఇంగ్లీష్ అరబిక్ రాయడం చదవడం తో పాటు ఇతర భాషల్లో ప్రావీణ్యం సంపాదించింది. కువైట్లో పోలీసు శాఖలో ఉద్యోగం జాయిన్ అయింది. తన ఇద్దరు పిల్లల్లో పెదబాబును గొప్ప చదువులకు నాంది పలికింది, చేర్పించింది. రెండో బాబు ను ఇంజనీరింగ్ చదివించింది, కువైట్ లో పెట్రోలింగ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు .ఇప్పుడు రషీదా తన ఆలోచనలకు కార్యరూపం తేవాలనుకున్నది. విదేశాలలో ఉన్న అభివృద్ధి మార్గాలను వాటిని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొన్ని వెళ్ళి తన ఆలోచన లకు ప్రాణం పోయాలి అనే ప్రయత్నం అంటుంది, మహిళా సాధికారత కోసం చేయవలసిన వన్నీ చేయాలని నిర్ణయించుకుంది రషీదా. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతట 'ఉమెన్స్ త్రైవ్' ను విస్తరించాలని కులాలకు, మతాలకు అతీతంగా మహిళలకు చేయూతనివ్వాలని నిశ్చయించింది. దాదాపు ఇప్పటికి 2 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని రషీదా చెప్పింది. ఈ యజ్ఞంలో నాకు తోడుగా చంద్ర గిరి నుంచి వడ్లమూడి రాధ, అశ్విని రెడ్డి , వనిత , పావని.కడప నుంచి మహినూర్,రహుమతున్నిసా , చిత్తూరు నుంచి ప్రభు జ్యోతి,తెజోవతి కాళహస్తి నుంచి ఊమ, గుంటూరు నుంచి ప్రసన్న కుమారి ఇంకా ఎంతో మంది మహిళలు పాల్గొంటున్నారు.అందరం భాగస్వాములమై అందరి ఆశీస్సులతో ముందుకు సాగుదామని" వార్తా ప్రభ "తో మాట్లాడుతూ పేర్కొంటున్నారు రషీదా.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ.

**రెడ్డిగూడెం డిసెంబరు 09 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లారెడ్డిగూడెం




మండలం రంగాపురం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు సోమవారం నాడు ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తాసిల్దారిగా పనిచేస్తున్న పి వీ ప్రసాద్ రావు ఆర్థిక సహాయంతో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రెడ్డి గూడెం ఎస్సై బి మోహన్ రావుఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మీరు కూడా బాగా చదువుకొని మంచి ఉన్న స్థాయిలోకి వెళ్లి ఇతరులకు మీరు కూడా సహాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఇండియన్ యాక్ట్ ఎవేర్నెస్ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యం కి సురేష్ బాబు పంచాయతీ సెక్రెటరీ ఎస్ రామారావుఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ సయ్యద్ లాల్ సాహెబ్ప్రిన్సిపాల్ తబిత కోస్తా ప్రభ రిపోర్టర్ బాలు హౌస్ మేడం పార్వతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయాలు వాచ్ మెన్ ల పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలి



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలు వాచ్ మెన్ ల పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని యంఇఓ సిహెచ్ పుష్ప లత కీ మరియు యంఇఓ –2 పి రత్న శ్యామ్ బాబు కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ ఆయాల నైట్ వాచ్మెన్ లకు 5 నెలల పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని కోరారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షురాలు కుంచం రాజేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జి ఓ 413 ద్వారా విడుదల చేసిన 600 కోట్ల నిధులు ప్రభుత్వ స్కూల్ ఆయాలు నైట్ వాచ్మెన్ ల బ్యాంకు అకౌంట్ లో తక్షణమే జమ చేయాలని, ప్రతి నెలా 5 వ తారీఖు లోపు జీతాలు చెల్లించాలని, చాలి చాలని జీతాలతో పని చేస్తున్న ప్రభుత్వ స్కూల్ శానిటేషన్ ఆయాలు మరియు నైట్ వాచ్మెన్ లకు పని భద్రత కల్పించాలని, పి ఎఫ్, ఇ.యస్.ఐ , ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, శానిటేషన్ పరికరాలు (బ్లౌజులు, మాస్కు,శానిటేషన్ సామాగ్రి, చీపుర్లు, ఫినాయిల్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ స్కూల్ శానిటేషన్ ఆయాల వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రెసిడెంట్ పి సుజాత, సెక్రటరీ ఎస్ వెంకట రమణ, జాయింట్ సెక్రటరీ ఎల్ ఈశ్వరమ్మ, ముత్యాల లక్ష్మీ, ఉపాధ్యక్షులు సి హెచ్ నయోమి, టి అప్పమ్మ కమిటీ సభ్యులు యాదాల మణి, పి తిరుపతమ్మ,బి.వర్ధిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ అభివృద్ధిలో పాల్గొంటా...మాదాసు గంగాధరం

**కలువాయి డిసెంబర్ 09 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



జిల్లా కలువాయి మండలం కుల్లూరు గ్రామంలోని తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ రిటైర్మెంట్ తీసుకుందామ నుకున్నానని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి తనవంతుగా అభివృద్ధి పనుల్లో పాల్గొనాలను కుంటున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి లోకేష్ ని కలిసి మాట్లాడిన తరవాత మరో ఆరు నెలల్లో ఏ పార్టీలో చేరుతాననే విషయాన్ని ప్రకటిస్తానని తెలిపారు.అలాగే టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు దైవ భక్తి గల వారిని టిటిడి చైర్మన్ గా నియమించడంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమనిబి.ఆర్ నాయుడు లాంటి దైవభక్తి గల వారిని దేవాలయాల్లో నియమించాలని కోరారు.ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అన్ని దేవాలయాల్లో దైవభక్తి గల వారిని స్థానం కల్పించాలని కోరారు.బిఆర్ నాయుడు టిటిడి చైర్మన్ అయిన తర్వాత దైవ దర్శనాలు చాలా బాగా జరుగుతు న్నాయని అన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు కల్మాబేగం ఎంపిక



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9(వార్తా ప్రభ ప్రతినిధి)**టర్కీలోని ఎస్ ఐ ఐ ఆర్ టి యూనివర్శిటీ, తమిళనాడు పెరంబదూరులోని ధనలక్ష్మి యూనివర్శిటీ సంయుక్తంగా నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సుకు కె.బి.ఎన్. కళాశాల గణిత విభాగాధిపతి పఠాన్ కల్మాబేగం ఎంపికయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి తెలిపారు. ఈనెల 13, 14 తేదీల్లో చెన్నైలో జరుగనున్న సదస్సులో ఆమె పజ్జి లాజిక్ అండ్ కాగ్నేటివ్ క్యూటింగ్, ఎ సింథటిక్ అప్రోచ్ టు ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అనే అంశంపై తన పరిశోధన పత్రాన్ని సమర్పిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య సభ్యులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ, పి.ఎల్.రమేశ్ ఆమెను అభినందించారు.

# కె పి హెచ్ బి కాలనీ లో సోనియమ్మ జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి,డిసెంబర్ 9(వార్తాప్రభ):**కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 77 వ జన్మదినం సందర్భంగా కె పి హెచ్ బి కాలనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు.సోమవారం కె పి హెచ్ బి కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాలనీ కాంగ్రెస్ ఫౌండర్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం రాజు,అందె శ్రీరామ్మూర్తి, టి పి సి సి కార్యదర్శి,కొ ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియా గాంధీ త్యాగశిలి, దిరవనీత అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆమె తెగువ, ఇచ్చిన మాటకోసం ఎంత నష్టాన్ని అయినా భరించిన ధైర్యశాలి అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆమె తెగువ, ఇచ్చిన మాటకోసం ఎంత నష్టాన్ని అయినా భరించిన ధైర్యశాలి అని కొనియాడారు ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామారావు, నళినికాంత్,రాజేష్ గౌడ్,పి అర్ నాయుడు, సాయి,మణికంఠ,వెంకటేశ్వర్లు, జీవన్,రైన్ ట్రీ పార్క్ కృష్ణ,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించండి

◆ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహించారు. సత్యనారాయణపురం లోని సర్కిల్ 2 కార్యాలయంలో కమిషనర్ ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చే ప్రతి సమస్యను స్వయంగా శాఖాధిపతులే ఫీల్డ్ లోకి వెళ్లి సమస్యను తెలుసుకొని సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. గతంలో స్వీకరించిన ఫిర్యాదులను శాఖాధిపతులు అనుసరించిన పద్ధతిని అడిగారు. ఇతర జోనల్ కార్యాలయాలు మరియు ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదును శాఖధిపతులు ఫీల్డ్ కి వెళ్లి అప్పుడున్న పరిస్థితిని వారు సమస్యను పరిష్కరించిన తర్వాత ఉన్న పరిస్థితిని ఫోటోలతో జతపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను నిర్దేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో స్వీకరించి ప్రతి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలన్నారు.సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో సర్కిల్ 2 కార్యాలయంలో ఆరు ఫిర్యాదులు అందగా, ప్రధాన కార్యాలయంలో 14 ఫిర్యాదులు అందగా అందులో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగంలో 9, ఇంజనీరింగ్ 2, రెవెన్యూ 3 ఫిర్యాదులు అధికారులు అందుకున్నారు. సోమవారం సర్కిల్ 2 కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జోనల్ కమిషనర్ 2 ప్రభుదాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు, ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2 ప్రభాకర్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ 2 శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# బాలబాలికలు ఉజ్వల భవిష్యత్ నిర్మించుకోవాలి.

ఐవీఎం హోంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**చల్లపల్లి/ అవనిగడ్డ: డిసెంబర్ 9(వార్తాప్రభ ప్రతినిధి)**చిన్నారి బాలబాలికలు ఉజ్వల భవిష్యత్ నిర్మించుకోవాలని ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆకాంక్షించారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని ఐవీఎం హోంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ ప్రసంగిస్తూ క్రిస్మస్ సందేశం అందించారు. చిన్నారులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మాటలను గౌరవిస్తూ చిన్ననాటి నుంచే మంచి అలవాట్లతో ముందుకు సాగాలని సూచించారు.అనంతరం ఐవీఎం ఫౌండేషన్ ద్వారా డాక్టర్ వేములపల్లి సురేష్ ఆర్థిక సహాయంతో ఒకటో తరగతి నుంచి నాలుగో తరగతి వరకూ వివిధ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న 106 మంది బాల బాలికకు క్రిస్మస్ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వేములపల్లి విజయ, వేములపల్లి సోఫీ పాల్గొన్నారు.

# తెలంగాణ లో నిజమైన సంబరాలు ఇప్పుడు జరుగుతున్నాయి-ఎం.యుగంధర్ రెడ్డి



**కూకట్ పల్లి,డిసెంబర్ 9(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజమైన సంబురాలు ఇప్పుడు జరుగుతున్నాయని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. సోమవారం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలని ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సంక్షేమ పథకాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆర్థికంగా ఎంతో చేయూతను ఇస్తుందన్నారు. ఉచిత కరెంటు ద్వారా నేడు అనేక మంది పేదలు ఆర్థిక భారం పడకుండా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ప్రయోజనం వంటింటి మహిళలకు ఒక వరం లాంటిదని అన్నారు.ఇవన్నీ సంక్షేమ పథకాలు ఏనాడు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో లేవని, బిఆర్ఎస్ ప్రభుత్వం అమాయక ప్రజలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.అనంతరం రాజుకాలనీ ప్రధాన రోడ్డులోని పీజేఆర్ విగ్రహం వద్ద కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డితో కలిసి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ ను కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మధు మోహన్, సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,హేమంత్,జెల్ల శివ,గజానంద్ శేఖర్,రామ్మోహన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయండి

◆ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 37, 54, 55 డివిజన్లో పర్యటించి కెనాల్ రోడ్, గాంధీ బొమ్మ సెంటర్, వించిపేట, నిజాం గేట్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కెనాల్ రోడ్లో పైప్లైన్ కోసం తవ్వేసిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి భవాని దీక్షల కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెయిన్ బజార్ వద్ద జరిగే ఎల్.ఎన్.టీ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి కాలేశ్వర రావు మార్కెట్ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. 55 వార్డులో జరిగే సిసి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు, క్యూరింగ్ కోసం తీసుకునే చర్యలను పటిష్టంగా ఉండేటట్టు చూసుకొని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. రోడ్డు వేసేటప్పుడు ప్రజలకి ఎటువంటి ఇబ్బంది కలకుండా ప్రత్యామ్నాయ మార్గం ఉండేటట్టు చర్యలు తీసుకుంటూ రోడ్లు వేయాలని ఆదేశించారు.తదుపరి నైజం గేట్ వద్ద ఔట్ ఫాల్ డ్రైన్ లో జరిగే డీసిల్టింగ్ పనులను పరిశీలించారు, ఎస్కలేటర్ ను తక్షణమే



మరమ్మత్తు చేసి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఉన్నారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద జరుగుతున్న డీజిల్టింగ్ పనులను పరిశీలించారు, నాలా మాన్ తీస్తున్న డ్రైన్ లను పరిశీలించి అవసరమైన చోట్ల గ్రేటింగ్ లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# వీటీపీఎస్ లో బూడిద మాయజాలం

- ◆ కాసుల కోసం బుడిద మాఫియా అవతారమెత్తిన అధికారులు
- ◆ అధికారుల కాసుల కక్కుర్తి తో ప్రతిష్టాత్మక ప్లాంటుకు అప్రతిష్ట
- ◆ మరోవైపు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై జన్కో ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ నుంచి విడుదలవుతున్న బూడిద కాసుల వర్షం కురిపిస్తోంది. నిన్న మొన్నటి వరకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు యాష్ పాండ్ లో బూడిదను తవ్వుకొని రూ.కోట్లు సంపాదిస్తుంటే.. మేమేమీ తక్కువ కాదని ఆ సంస్థ ఇంజనీర్లు నిరూపిస్తున్నారు. నెలనెలా రూ.లక్షల్లో జీతాలు తీసుకుంటూనే పైసా పెట్టుబడి లేకుండా, కడుపులో నీళ్లు కదలకుండా రూ.కోట్లు కూడబెడుతున్నారు. కాసుల కోసం సంస్థ ఇంజనీర్లు బూడిద మాఫియా అవతారమెత్తడం విస్తుగొల్పుతోంది. ఇంజనీర్ల కక్కుర్తి, వక్ర బుద్ధితో ప్రతిష్మాత్మక ప్లాంట్ అప్రతిష్ఠ పాలవుతోంది. స్వార్థం కోసం ఏపీ జెన్ కో అండ్ ఎన్టీటీపీఎస్ సంస్థలకు ఆ ఇంజనీర్లు మాయని మచ్చ తెస్తున్నారు. మరోవైపు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై జెన్ కో కు నష్టం కలిగిస్తున్నారు. యాష్ పాండ్ కు పంపించాల్సిన బూడిదను ప్లాంట్ లోనే లోడింగ్ చేసి అక్రమంగా జేబులు నింపుకుంటున్నారు. గత కొన్ని నెలల నుంచి రాత్రి వేళల్లో అడ్డూ అదుపు లేకుండా ఈ చీకటి వ్యాపారం జోరుగా సాగిపోతోంది.



**చీకటి వ్యాపారం ఇలా!**విద్యుదుత్పత్తి కోసం బొగ్గును మండించడం ద్వారా విడుదలయ్యే బూడిదను నీటితో కలిపి పైప్ లైన్ ద్వారా యాష్ పాండ్ కు పంపాలి. ఎన్టీటీపీఎస్ ఐదో దశ (800 మెగావాట్ల)లోని ఇంజనీర్లు బూడిదను యాష్ పాండ్ కు పంపకుండా హాపర్ల ద్వారా ప్లాంట్ లోనే కిందకు వదిలేస్తున్నారు. వేల టన్నుల బూడిదను రాత్రి సమయంలో 12, 14 లేక 16 చక్రాల బాడీ లారీలకు లోడింగ్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. టన్ను బూడిద రూ.280 నుంచి రూ.290 వరకు విక్రయిస్తున్నారు. 12 చక్రాల లారీ అయితే 40 టన్నులు, 14 చక్రాల లారీ అయితే 45 టన్నుల బూడిద ఎగుమతి అవుతోంది. ఒక లారీకి బూడిదను లోడింగ్ చేస్తే అన్ని ఖర్చులతో కలిపి రూ.13 వేల నుంచి రూ.15 వేల వరకు వసూలు చేస్తున్నారు. రోజుకు 50 నుంచి 60 లారీల వరకు బూడిద లోడింగ్ జరుగుతోంది. ఒక్క లారీకి రూ.15 వేల చొప్పున 60 లారీలకు లోడింగ్ చేయడం ద్వారా రోజుకు అప్పనంగా రూ.9 లక్షల అక్రమ ఆదాయం లభిస్తోంది. అంటే నెలకు రూ.2.70 కోట్లను ఆర్జిస్తున్నారు. అంతేకాకుండా హాపర్ల వద్ద పడిన బూడిదను తొలగించేందుకు టెండర్ పిలిచి కాంట్రాక్టర్ కు దోచిపెట్టడమే కాకుండా ఇంజనీర్లు సైతం దోచేస్తూ ఏపీ జెన్ కో ఖజానాకు కొర్రీ పెడుతున్నారు. సుమారు వెయ్యి టన్నుల బూడిద తొలగిస్తే రెండు వేల టన్నుల బూడిద తొలగించినట్లు తప్పుడు లెక్కలు రాసి అదనంగా వెయ్యి టన్నులకు బిల్లులు పెట్టుకుని జేబులు నింపుకుంటున్నారు.

**క్యూ కడుతున్న లారీలు** ఇటుక బట్టీలు, బ్రిక్స్ కంపెనీలు, ఇతర అవసరాలకు వినియోగించే బరక బూడిదకు భారీ డిమాండ్ ఉంది. యాష్ పాండ్ లో బూడిద లోడింగ్ కు నిత్యం వందల సంఖ్యలో లారీలు వెళ్తుంటాయి. ప్రాధాన్యత ప్రకారం ఈ లారీలకు లోడింగ్ వల్ల వారానికి ఒకటి లేక రెండు ట్రిప్పులు పడితే గగనమవుతోంది. దీంతో బాడీ లారీలు ఎన్టీటీపీఎస్ కు క్యూ కడుతున్నాయి. ఇందుకోసం సంస్థ ఇంజనీర్లు ప్రైవేట్ వ్యక్తులు, బ్రోకర్లను నియమించుకుని పగలు టోకెన్లు ఇస్తున్నారు. టోకెన్లు ఉన్న లారీలను మాత్రమే రాత్రి వేళల్లో బ్రోకర్ల ద్వారా అనుమతించి లోడింగ్ చేస్తున్నారు. లోడింగ్ ను ఇక్కడ త్వరగా పూర్తిచేసి పంపించడంతో లారీలు క్యూ కడుతున్నాయి. డిమాండ్ ను లారీ యజమానులు ఇష్టమొచ్చిన ధరలకు బూడిదను విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఎన్టీటీపీఎస్ లో జరుగుతున్న బూడిద అక్రమాలపై ఏపీ జెన్ కో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి అక్రమార్కుల ఆట కట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న కె.యం. ప్రతాప్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదినం సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాంధీనగర్, కుత్బుల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ విచ్చేసి జన్మదిన కేకును కట్ చేసి, పేద ప్రజలకు పండ్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలను తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం మొట్టమొదటగా సోనియా గాంధీ పునాది వేశారన్నారు, సోనియా గాంధీ చొరవతో, ఆమె దేశంలో ఉన్నటువంటి మిత్రపక్షాలని ప్రతిపక్షాలని ఏకం చేసి, అందర్నీ ఒప్పించి ఏకాభిప్రాయంతోని తెలంగాణ ప్రజల యొక్క ఆశలకు, ఆకాంక్షలకు, త్యాగాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అది కేవలం సోనియా గాంధీ చలువ వల్లేనన్నారు, ఆంధ్ర ప్రాంతంలో పార్టీ నష్టపోతుంది అని తెలిసి కూడా వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలకు సముచిత న్యాయం జరగాలని, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ఇచ్చారన్నారు, అన్ని మతాల, కులాల ప్రాంతాల ప్రజలందరి యొక్క ఆకాంక్షలను కూడగట్టుకుని తీసుకుపోయే పార్టీ, అది భారతదేశంలో కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కులాలు వేరైనా, మతాలు వేరైనా అందరూ కలిసిమెలిసి జీవనం చెయ్యాలని ఆకాంక్షతో తీసుకుపోయింది కాంగ్రెస్ పార్టీ అన్నారు, తెలంగాణ ఆవిర్భావానికి గాని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడానికి, అతి పెద్ద పాత్ర సోనియా గాంధీదని అన్నారు, మొత్తం 544 ఎంపీలతో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది మహా నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు, ఏ ఆశ ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందో కాంగ్రెస్ కార్యకర్తలు, తామందరూ కూడా ఏకతాటిగా నిలిచి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పేదప్రజలకు ఇప్పించాలన్నారు,రాహుల్ గాంధీ, మల్లికార్జున కరిగే, మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల నాయకత్వంలో పార్టీని బలోపేతనం చేసే దిశగా పనిచేయాలన్నారు, తామందరూ కాంగ్రెస్ పార్టీ యొక్క సిద్ధాంతాలను, రాష్ట్రప్రభుత్వ నిర్ణయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు, అదేవిధంగా ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు లబ్ధిదారులకు అందజేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు మియా, మేకల ఎల్లయ్య, మైనార్టీ నాయకులు జలీల్ ఖాన్, వాజిద్,గౌస్,పాషా, దాస్, గార శ్రీనివాస్, బిజిలి కృష్ణ, నక్క ప్రకాష్, మాద రమేష్, రామేశ్వర్ రెడ్డి, ఊరడి మల్లికార్జున్, శాతూరు మహేష్ పోతరాజు రాజేంద్రకుమార్, రాజ్ ఠాకూర్, నార్ల కంటి విష్ణు, పోతురాజు మహేందర్ కుమార్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు సుజాత, పద్మ, లక్ష్మి,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పత్రికలకు ప్రకటనల్లో చిన్నచూపు వద్దు

అక్రిడేషన్ కమిటీ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించండి

ఎంప్యానల్మెంట్‌తో సంబంధం లేకుండా అక్రిడేషన్లు జారీ చేయాలి

ముఖ్యమంత్రికి ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం విజ్ఞప్తి

**అమరావతి, డిసెంబరు 09 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలోని ప్రాంతీయ పత్రికల వారికి ప్రభుత్వ ప్రకటనల జారీలో ఎలాంటి చిన్నచూపు తగదని ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసాద్ బాబు అన్నారు. సోమవారం సచివాలయం మొదటి బ్లాక్‌లోని ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రాంతీ పత్రికలు గత ఐదేళ్లలో ఒక్క ప్రభుత్వ ప్రకటన కూడా జారీ చేయకపోవడంతో ఎంతో మంది పత్రికల సంపాదకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రసాద్ బాబు ముఖ్యమంత్రి కార్యదర్శికి ఇచ్చిన లేఖలో స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో 2014–19 మధ్య కాలంలో ఏవిధంగా ప్రాంతీయ పత్రికలను ప్రభుత్వం ప్రోత్సహించిందో అలాగే ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకొని సహకరించాలని ప్రసాద్‌బాబు ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సొంత పత్రికలను నిర్వహించలేక పలువురు అప్పులు చేశారని, మరికొందరు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యల చేసుకున్న వారు కూడా ఉన్నారని ప్రసాద్ బాబు చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రాంతీయ పత్రికల యాజమాన్యం సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని కె.ప్రసాద్ బాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అక్రిడేషన్ కమిటీలో సభ్యుల నియామకంలోనూ పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ప్రసాద్‌బాబు ముఖ్యమంత్రి కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర విభజనకు పూర్వం హైదరాబాద్ రాజధాని కేంద్రంగా నిర్వహించిన ఒక యూనియన్ విజయవాడలోనూ తన పెత్తనం చెలాయించి..తనకు అనుకూలంగా ఉన్న వారిని రాష్ట్రస్థాయిలో.. జిల్లాల కమిటీల్లో సభ్యులుగా ఉండేలా రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ ఉన్నతాధికారులపై తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. 2025–27 మీడియా కమిటీలో గతంలో చోటు చేసుకున్న అక్రమాలకు తావు లేకుండా నిష్పక్షపాతమైన కమిటీని నియమించాలని ప్రసాద్‌బాబు ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన లేఖలో స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రాంతీయ పత్రికలు పుంజుకోవడానికి తోడ్పడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం ఇచ్చిన ప్రతిపాదనలు..విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా స్పందిస్తూ..యూనియన్ నేతలు ఇచ్చిన లేఖలలోని అంశాలను పరిశీలించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెవెళ్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోప్రాంతీయ పత్రికల పనితీరు ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటూ..మారుమూల ప్రాంతాల్లోని ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే కథనాలకు తొలి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని సూచించారు. ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రాను కలిసిన వారిలో ప్రజాభూమి ఎడిటర్ ఏ.రామ్ మోహన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం ముఖ్య సలహాదారుడు, ప్రజారక్ష ఏపీ బ్యూరో చీఫ్ వి.వి.వెంకటేశ్వరరావుతో పాట పలువురు ఉన్నారు.

# అంకితభావంతో అధికారులు పనిచేయాలి



**కంకిపాడు డిసెంబర్ 9 (వార్తా ప్రభ, ప్రతినిధి)** గ్రామాల అభివృద్ధికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడు లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ఇచ్చే జీతం కోసం కాకుండా, చేసే పనిని ఇష్టంగా చేయాలన్నారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని శాఖలతో సంబంధం లేకుండా పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవ్వటం వలన గ్రామాలు అభివృద్ధి కుంటి పడిందన్నారు. గ్రామాల వారీగా కావాల్సిన మౌలిక వసతులు, సమస్యలపై నివేదిక రెడీ చేయాలని సూచించారు. అధికారులు ప్రతి పని పై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. దీనిలో భాగంగా ముందుగా శాఖల వారీగా మండల స్థాయి అధికారులు చేసిన అభివృద్ధి, ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, పథకాలు, చేపట్టబోయే పనులు గురించి సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనూష, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికే "మీ భూమి - మీ హక్కు" రెవెన్యూ సదస్సులు

● కంభం మండలం, లక్ష్మీకోట గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** రైతుల సమస్యల పరిష్కారానికే "మీ భూమి - మీ హక్కు" రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం కంభం మండలం, లక్ష్మీకోట గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గోన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రైతాంగం అనేక ఇబ్బందులకు గురైందని, మోటార్లకు మీటర్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి రైతు వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి రైతులను నయవంచన చేసిందన్నారు. నాడు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబు గారు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయటం జరిగిందని, మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియకు స్వస్తి చెప్పామన్నారు. ఎన్డీయే రైతుల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమని గ్రామాల్లో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేశామని ప్రతి రైతు తమ సమస్యను అర్జీ రూపంలో తెలియచేస్తే, వాటిని నిర్ణిత సమయంలో అధికారులు పరిష్కారం చేస్తారన్నారు. అనంతరం రైతులు ఇచ్చిన అర్జీలను తీసుకొని వాటిని త్వరితగతిన పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు మండల తహసీల్దార్, మండల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రవితేజ



**తిరువూరు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** బోసు బొమ్మ సెంటర్ హాన్సు ఆర్థో కేర్ హాస్పటల్లో తిరువూరు మధిర రోడ్డు కు చెందిన చాట్ల శాంతమ్మ తొంటి విరిగిపోయి చికిత్స పొందుతుంది ఆమెకు సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ మూడు ప్యాకెట్లు అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ ని ఫోన్లో సంప్రదించారు. వెంటనే స్పందించిన ప్రసాద్ గ్రూపు సభ్యులైన నాటకరాని రవితేజ (రెడ్డిగూడెం గ్రామం) కి తెలపగా వెంటనే హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ఉపాధ్యక్షులు 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్, గ్రూప్ సభ్యులు (సమైక్య ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్) సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ మూడు దుర్గారావు ,తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్, జర్నలిస్టులు ఎం. రాంబాబు, జొన్నలగడ్డ సురేష్ , ఎం. నరేష్,ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు.అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో హాస్పటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన రవితేజ కి శాంతమ్మ కుటుంబ సభ్యులు, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

● డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన



**కాకినాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా వ్యతిరేక ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమ-వారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఆరుగురు డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 14 వరకు అర్జీలు అందాయి. వాటిపై అదనపు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్ పొందుపరచాలని తెలిపారు. హిత కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎస్ఈ కామేశ్వరరావు,మేనేజర్ శిరీష్,అకౌంటెంట్ సత్యనారాయణ, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ కోలా రాంబాబు ఆత్మ హత్య



**వీరులపాడు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** జుజ్జూరు గ్రామానికి చెందిన కోలా రాంబాబు (45 సం.)గత కొన్ని రోజుల నుంచి అల్లూరు గ్రామంలో సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లును లీజుకు తీసుకోవడం జరిగింది.అతను ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో లీజుకు తీసుకున్న మిల్లులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఎస్సై జి. అనిల్ సంబంధిత స్థలానికి వచ్చి బాడీని నందిగామ పోస్టుమార్టంకు తరలించడం జరిగింది. ఈ యొక్క మృతికి సంబంధించిన విషయాల గురించి వివరాలు తెలియాల్సి ఉంది. ఎస్సై జి అనిల్ ఈ మృతి పై దర్యాప్తు చేస్తున్నారు

# తొలి రౌండ్లోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గోపి మూర్తి విజయం



**కాకినాడ, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర శాసన మండలి, తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలో అభ్యర్థి బొర్రా గోపీ మూర్తి అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక జెఎన్టీయూ కాకినాడ ప్రాంగణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు కె హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 14 టేబుళ్లపై ఉదయం 8 గంటలకు ప్రారంభించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటకే పూర్తయింది. ఈ ఎన్నికలో మొత్తం పోలైన 15,494 ఓట్ల లెక్కింపులో 814 చెల్లని ఓట్లు పోనూ మిగిలిన 14,680 వాలిడ్ ఓట్లలో బొర్రా గోపీమూర్తి కి 9,165 ఓట్లు తొలి రౌండ్లోనే లభించాయి. ఈ ఎన్నికలో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణరావుకు 5,259, దీపక్ పులుగుకు 102, నామన వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి)కి 81, డాక్టర్ నాగేశ్వరరావు కవలకు 73 ఓట్లు లభించాయి. వాలిడ్ ఓట్ల ఆధారంగా నిర్దేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341 కాగా, దీనిని మించి బొర్రా గోపీ మూర్తికి తొలి రౌండ్ డిక్లెర్ట్ కౌంటింగ్లోనే 9,165 ఓట్లు లభించడంతో ఎన్నికల కమిషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గోపీ మూర్తిని ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించి, ధృవపత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మీడియాతో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు. దేశ ప్రగతిలో విద్యారంగ పాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేసారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలియజేసారు.

# రోడ్డున పడ్డ 22 ఏళ్ళ కాంట్రాక్ట్ హెల్త్ ఉద్యోగుల కుటుంబాలు

● కాంట్రాక్ట్ హెల్త్ వర్కర్ల ఆవేదన



**విస్సన్నపేట,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 22 ఏళ్ల నుండి సానిటరీ ఇన్స్పెక్టర్లకు విశేష సేవలు అందిస్తున్న 1200 మంది కాంట్రాక్టు హెల్త్ ఉద్యోగులను ఏపీ ప్రభుత్వం ఇంటికి పంపించడంతో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 50 సంవత్సరాల వయసులో మమ్మల్ని ఇంటికి పంపితే మా కుటుంబాలకు ఆత్మహత్య శరణమని అంటున్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి వైద్య సేవలందించామని ఎంత అనుభవం ఉన్నా ఈనాడు తాము జీవనోపాధి చూసుకోవాలంటే జరిగే పనేనా అని విషయం తలుచుకుంటేనే గుండె పగిలిపోతుందని వారు వాపోతున్నారు. 2002లో పురుష హెల్త్ అసిస్టెంట్ల నియామకం కొరకు నోటిఫికేషన్ ఉమ్మడి ఏపీలో విడుదల కాగా పదవ తరగతి క్వాలిఫికేషన్ తో శిక్షణ పొందిన వారు ఈ ఉద్యోగాలకు అర్హులని ఆనాడు ప్రభుత్వం పేర్కొనటం జరిగింది. అభ్యర్థులు పరీక్ష రాసి మెరిట్ లిస్ట్ జారీ చేసిన తర్వాత ఇంటర్ చదివిన వారికి మాత్రమే ఈ ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ కొందరు న్యాయస్థానానికి వెళ్లడం జరిగింది. ఇంటర్ చదివిన అభ్యర్థులతో ఉద్యోగాలు భర్తీ చేయాలని 2002లో హైకోర్టు చెప్పడంతో కొందరు సర్వీస్ లో చేరారు. ఇదే కేసులో 2006 లో తుది తీర్పు వెలువరించిన హైకోర్టు 10వ తరగతి చదివిన విద్యార్థులకు కూడా అర్హులే అని చెప్పడంతో మళ్లీ మెరిట్ జాబితా రూపొందించి మరికొందరికి ఉద్యోగాలు ఇవ్వటం జరిగింది. కొందరు నోటిఫికేషన్ లో పేర్కొన్న పోస్టులకు మించి ఎక్కువ మందికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపిస్తూ కోర్టుకు వెళ్లడంతో మళ్ళీ వివాదం తాగిస్తుంది. 20 15 లో ఇంటర్ పదో తరగతి అర్హతతో సానిటరీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులతో అధికారులు మెరిట్లిస్ట్ తయారు చేశారు. నోటిఫికేషన్ లో పేర్కొన్న ఖాళీలు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి మిగిలేవారిని విధులను తొలగించారు. ఈ ప్రక్రియలో అప్పటికే పది సంవత్సరాలు ఉద్యోగం చేసిన వారు చాలామంది రోడ్డున పడ్డారు. 2002 నుండి విధులలో ఉన్న వారిని 273 జీవో ఆధారంగా 20 13 సంవత్సరంలో తిరిగి విధులలోకి తీసుకున్న వారిని 12 0 7 జీవో ఆధారంగా ఉద్యోగాలు కొనసాగించారు. 12 0 7 జీవోపై మరికొందరు ఉమ్మడి కోర్టును ఆశ్రయించడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు పలు వాదోపవాదాలు జరగక గత వారం ఈ కేసు కు సంబంధించి తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. మూడు నెలలలో తొలగింపు ప్రక్రియ చేపట్టాలని తిరిగి మెరిట్ జాబితా రూపొందించాలని హైకోర్టు పేర్కొన్నట్లు బాధితులు తెలియజేస్తున్నారు. గత గురువారం వైద్య ఆరోగ్యశాఖ హడావుడిగా తమను విధుల నుండి తొలగించినట్లు ఉత్తర్వులు జారీ చేయటం బాధగా ఉన్నదని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

# ఉద్యోగ అవకాశాలపై మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అవగాహన





**నూజివీడు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** నూజివీడు సిద్ధార్థ జూనియర్ కళాశాలలో విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ వి శ్యామ్ విద్యార్థులకు గైడెన్స్ పై అవగాహన కల్పించారు. డాక్టర్ శ్యామ్ ఉన్నత విద్యను అభ్యసించి, ఇంగ్లాండులోని లీడ్స్ మరియు బ్రాడ్ ఫర్డ్, ఇక్ఫాయ్ యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ గా పని చేయడంతో పాటు సివిల్ సర్వీసెస్ లో ఐఏఎస్ లకు ఉత్తమ శిక్షకుడిగా తన విధులను నిర్వర్తిస్తున్నారు. కెరీర్ గైడెన్స్ లో భాగంగా డాక్టర్ శ్యామ్ నూజివీడు పరిసర ప్రాంతాల్లోని పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు 10వ తరగతి అనంతరం ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, పీజీ, ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశం పొందడానికి గల అవకాశాలు, కోర్సు పూర్తి చేసిన అనంతరం వారికి ఉన్న ఉద్యోగ అవకాశాలపై మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ తర్వాత ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు ఎంచుకోవలసిన కోర్సులు, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు అయిన పాలిటెక్నిక్, బీటెక్, ఇతర డిగ్రీ కోర్సులతో పాటు ఉద్యోగాలు పొందడం కోసం అవసరమైన డిపార్ట్మెంట్ కోర్సులు ఏ విధంగా ఎంచుకోవాలి?... ఆ తర్వాత ఉత్తీర్ణులు కావడానికి ఏ విధంగా చదవాలి అన్న అంశాలపై డాక్టర్ శ్యామ్ అవగాహన కల్పించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని విద్యార్థులు ఏ విధంగా తమ చదువులు కొనసాగించాలో వివరిస్తూ, పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థుల్లో చైతన్యం నింపుతున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ విద్యార్థులకు అవసరమైన విద్యాపరమైన వెబ్ సైట్లు, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, వృత్తి విద్య కోర్సుల్లో పట్టు కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే విద్యార్థులు నైతిక విలువలతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఇంజనీరింగ్, మెడికల్, ఐఐటి, నీట్, ఐ ఐ ఎఫ్ టి, బిజినెస్ స్కూల్స్ లో సీట్లు సాధించడానికి ఏ విధంగా సమాయత్తం కావాలో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో, కఠోర దీక్ష పూని తమ లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ శ్యామ్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను తాను ఇచ్చిన సందేశంపై పలు ప్రశ్నలు అడిగి సరైన జవాబులు చెప్పిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కె అనంతలక్ష్మి, కోశాధికారి ఎస్ వి రావు, సెక్రటరీ రాజేంద్ర బాబు, డైరెక్టర్లు కే తిరుపతిరావు, డి యల్ రామలింగేశ్వర రావు, సిద్ధార్థ జూనియర్ కళాశాల డైరెక్టర్ రవిబాబు, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సమాజానికి వెన్నుముక ఆర్యవైశ్యులు

● జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య



**వీరులపాడు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** జుజ్జూరు గ్రామంలో ఆదివారం రాత్రి వీరులపాడు మండలం ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ముందుగా గ్రామ పొలిమేర వద్ద ఉన్న పేట ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి సుమారు 100 బైక్లతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం గ్రామంలోని మహిళలు శ్రీరామ్ తాతయ్యకు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు గ్రామంలోని పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాల వేసి తాతయ్య సభ ప్రాంగణానికి చేరుకొని అనంతరం ఎన్టీఆర్ జిల్లా బొగ్గవరపు రాజారావు ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్ల చిన్న సత్యం బాబు ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం కోశాధికారి కొత్త మాసు రామారావు ఎన్టీఆర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు మోటమర్రి లక్ష్మి ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు కొప్పు రావూరి రజిని అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకులు మహంకాళి జయప్రకాష్ అందరూ కలిసి వాసవి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం నూతనంగా ఎన్నికైన వీరులపాడు మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా పద్దతి రామకృష్ణ ప్రధాన కార్యదర్శి దుపుగుంట్ల శ్రీనివాస్ క్లాత్ మర్చంట్ కోశాధికారి ధూపగుంట్ల శ్రీనివాస్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గా పమిడిమర్రి రామకృష్ణ వాసవి సేవా దళ్ చైర్మన్ గా పమిడిమర్రి సీతారామయ్యతో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలు చేయాలన్న దానాలు చేయాలన్నా ప్రతి కార్యక్రమంలో ముందుండే ఒత్తులు ఆర్యవైశ్యుల సమాజంలో ఆర్యవైశ్యులకు మంచి పేరు ఉందని అటువంటి వ్యక్తులు సమాజానికి వెన్నుముక లాంటి వారిని తెలియజేశారు సంఘం అభివృద్ధితోపాటు సమాజ అభివృద్ధి కోసం ఆర్యవైశ్యుల కృషి చేయాలని తెలియజేశారు అనంతరం వీరులపాడు మండలంలో ఆర్య వైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలుగా దోబ్బుగుంట్ల ప్రమీల ప్రధాన కార్యదర్శిగా పబ్బతి విజయ కోశాధికారి కపిలవాయి పద్మ వారితో బొగ్గవరపు వెంకట రాజారావు ప్రమాణ స్వీకారం చేయించారు.

# యస్సీ బాలికల హాస్టల్ కు మంచినీటి పైప్ లైన్ సౌకర్యం

● పూర్వ విద్యార్థుల సహకారంతో హాస్టల్ లో వసతుల కల్పనకు కృషిచేస్తున్న నాగభూషణం మాస్టారు



**కోడూరు, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** స్వతంత్రపురం యస్సీ బాలికల హాస్టల్ కు మంచినీటి పైప్ లైన్ సౌకర్యాన్ని కలిగించటం పట్ల వార్డెన్ షాజహాన్ బేగం సంతోషం వెలిబుచ్చారు. కెనడా లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్న కోడూరు వాస్తవ్యుడు , తన పూర్వ విద్యార్థి అయిన పాదాల నవీన్ కు హాస్టల్ లో బాలికలు మంచినీటి సౌకర్యం లేక ఉప్పు నీటితోనే రోజువారీ అవసరాలు తీర్చుకుంటున్నారని , ఈ సమస్యను పరిష్కరించాలని నాగభూషణం మాస్టారు తెలియచేసారు. వెంటనే స్పందించిన నవీన్ పైప్ లైన్ ఏర్పాటు చేయుటకై రూ 16వేలు అందచేసారు.వెంటనే పని మొదలు పెట్టించి బోర్లు వేసి వాటర్ పైప్ లైన్ ను ఏర్పాటు చేసారు. హాస్టల్ లో 70 మంది బాలికలు వివిధ ప్రాంతాలనుంచి వచ్చి వసతి తీసుకుని చదువుకుంటున్నారు. గతంలో పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ హాస్టల్ కు నాగభూషణం మాస్టారు ఇన్వర్టర్ ను అందచేసారు. హాస్టల్ లోని పిల్లలకు అవసరమైన అభివృద్ధికై మరింత సహకరిస్తానని పాదాల నవీన్(కెనడా) తెలియచేసారు. గత 26 సంవత్సరాలుగా కోడూరు మండలంలో ఉపాధ్యాయుడు గా మంచి విద్యాబోధన చేస్తూ పూర్వ విద్యార్థుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటుపడటంతో పాటు , బాలబాలికల హాస్టల్స్ లో సౌకర్యాల కల్పనకై నాగభూషణం మాస్టారు చేస్తున్న కృషిని లయన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్న సాయిబాబు అభినందించారు.


# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రవితేజ



**తిరువూరు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** బోసు బొమ్మ సెంటర్ హాన్సు ఆర్థో కేర్ హాస్పటల్లో తిరువూరు మధిర రోడ్డు కు చెందిన చాట్ల శాంతమ్మ తొంటి విరిగిపోయి చికిత్స పొందుతుంది ఆమెకు సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ మూడు ప్యాకెట్లు అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ ని ఫోన్లో సంప్రదించారు. వెంటనే స్పందించిన ప్రసాద్ గ్రూపు సభ్యులైన నాటకరాని రవితేజ (రెడ్డిగూడెం గ్రామం) కి తెలపగా వెంటనే హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ఉపాధ్యక్షులు 15వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్, గ్రూప్ సభ్యులు (సమైక్య ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్) సీనియర్ న్యాయవాది మర్సకట్ల కుమార్, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ మూడు దుర్గారావు ,తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్, జర్నలిస్టులు ఎం. రాంబాబు, జొన్నలగడ్డ సురేష్ , ఎం. నరేష్,ల్యాబ్ టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు, ... అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో హాస్పటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన రవితేజ కి శాంతమ్మ కుటుంబ సభ్యులు, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.


# సైనిక సంక్షేమ నిధి కోసం విరాళం అందించిన ఎమ్మెల్యే



**నందిగామ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** దేశ రక్షణ కోసం ప్రాణత్యాగాలకు సైతం వెనకాడని సైనికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని ప్రభుత్వ విప్,స్థానిక శాసనసభ్యురాలు సౌమ్య అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో స్వయంగా తన వంతు సహాయంగా విరాళం ఇచ్చి సైనిక సంక్షేమ నిధిని సౌమ్య ప్రారంభించారు. సైనిక సంక్షేమం కోసం విరాళాలు సేకరిస్తున్నా ఎన్ సి సి విద్యార్థులను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మాజీ జెడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్ తదితర విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**నందిగామ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చైర్మన్ సోనియాగాంధీ 78వ పుట్టిన రోజు వేడుకలు సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.సోనియా గాంధీ జన్మదిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ చేశారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జ్ మందా వజ్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలపోగు నాగేశ్వరరావు, గోపు నరేంద్ర,గింజుపల్లి అనిల్, పల్లా అంతయ్య,కొఠారి రవి, వేల్పుల శ్రీ హరి, పూర్ణచంద్రరావు, నరిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన "ముత్తూట్ మినీ ఫైనాన్స్"



**పెనుగంచిప్రోలు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామం లో ని తుఫాన్ కాలనీ నందు ఎంపీయూపీ స్కూల్లోసిఎస్ఆర్.(కార్పొరేట్ సామాజిక బాధ్యత) కార్యక్రమాల్లో భాగంగా పెనుగంచిప్రోలు గ్రామంలో ఎంపీ యుపి (మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(తుఫాన్ కాలనీ) నందు "ముత్తూట్ మినీ ఫైనాన్స్" బ్రాంచ్ వారు విద్యార్థుల కు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల ఎం ఈ ఓ.రవీంద్ర నాయక్ , స్కూల్ హెచ్ఎం ప్రభావతి ,మరియు ఏపి స్టేట్ హెడ్ కె.కన్నబాబు ,జోనల్ మేనేజర్. ని రంజన్. కు మార్ ,మార్కెంగ్ మేనేజర్ వంశీ ,బ్రాంచ్ మేనేజర్.ఎస్ వీరస్వామి , మరియు ఎస్ఎంసి.చైర్మన్ మరియు ఉపాధ్యాయులు ఆర్ పి.జొన్నలగడ్డ గోపాలరావు. పాల్గొన్నారు.

# కాపు సంక్షేమ భవన శిలాఫలకాన్ని పునరుద్ధరించాలని వినతి



**కోడూరు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కూలిన కాపు సంక్షేమ భవన శిలాఫలకాన్ని పునరుద్ధరించాలని కాపు సంఘ నేతలు కోరారు. సోమవారం కోడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కోడూరు కృష్ణ బ్యాంక్ పక్కన ఉన్న కమ్యూనిటీ హాల్ ని గతంలో తొలగించి ఆ స్థలంలో 50 లక్షల రూపాయలు నిధులతో కాపు సంక్షేమ భవనాన్ని నిర్మించేందుకు 2019 సం" అప్పటి(ఇప్పటి) ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారని తెలిపారు. కానీ వెంటనే నిర్మాణం జరగకపోవడంతో ప్రస్తుతం ఆ శిలాఫలకం విరిగిపోయిందని గత కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంతంలో ఉన్న పిచ్చి మొక్కలను పంచాయతీ వారు తొలగించారని,అదే విధంగా పంచాయతీ వారు కాపు సంక్షేమ భవన శిలాఫలకాన్ని కూడా పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడే వెంకటేశ్వరరావు, బడే మధు, జరుగు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న "హైందవ శంఖారావం..



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** దేవాలయాల పరిరక్షణకు 2025 జనవరి 5వ తేదీన గన్నవరం విమానాశ్రయం దగ్గర కేసరపల్లి లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలి రావాలి అని ఆదివారం పట్టణస్థాయి హిందూ సమ్మేళనం సమావేశం ఉపద్రష్ట వారి సత్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సమరతా సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు వీరమాచినేని రంగ ప్రసాద్ మాట్లాడుతూ హిందూ బంధువులందరూ వేలాదిగా పాల్గొని సమావేశం జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ విజయవాడ ప్రముక్ పాకాల త్రినాథ్, విశ్వకర్ హిందూ పరిషత్ గుడివాడ శాఖ అధ్యక్షురాలు జెవివి కుమారి, శ్రీదేవి ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ పెదపాటి రవికుమార్, సేవా భారతి కురాళ్ళ శ్యామ్ సుందర్, ముదేడ్ల శ్రీధర్, భారతీయ జనతా పార్టీ గుడివాడ అధ్యక్షులు ఎర్రపోతు అర్జున్, అంగడాల సతీష్, సూరే గాంధీ, సంస్కృత భారతి భవాని, గాయత్రి పరివార్ నవోదయ శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్, ఆత్మకూరీ శ్రీనివాస్, సానా వాసు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి వ్యతిరేక మినీకవితల పోటీ విజేత "వసుధ"

**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** డిసెంబర్ 9 తేదీ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పద్యం, గేయం వచన కవిత, మినీ కవితా ప్రక్రియలలో నిర్వహించిన కవితల పోటీలో.. పట్టణానికి చెందిన కవి వసుధ బసవేశ్వరరావు మినీకవిత్వం ప్రక్రియలో విజేత గా నిలిచారు. ఇతర ప్రక్రీయలలో కె. లీలా కృష్ణ (వచన కవిత- తెనాలి), సింగరాజు శ్రీనివాసరావు (గేయం-ఒంగోలు), సూర్యదేవర రవికుమార్ (పద్యం-గుంటూరు) లు విజేతలుగా నిలిచారని పోటీల నిర్వాహకుడు ప్రముఖ కవి సాహితీ విమర్శకులు అమరావతీ సాహితీమిత్రులు వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥ రావి రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నలుగురికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు 9 వ తేదీ సోమవారం ఉదయం గుంటూరు లో జరిగే అవినీతి వ్యతిరేక కవితా సదస్సులో అందజేయటం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.



" వసుధ " బసవేశ్వర రావు గుడివాడ

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే ఉచిత దంత వైద్యచికిత్సలు..



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ఇటీవల ప్రణవాశ్రమంలో గుడివాడ రోటరీ క్లబ్ నిర్వహించిన దంత పరీక్షా శిబిరంలో గుర్తించబడి అత్యవసర దంత వైద్యము అవసరమైన విద్యార్థులో ఐదుగురికి ఆదివారం ఉదయం రొ. డా॥ మలిరెడ్డి రవి కుమార్ రెడ్డి గారి రవి అడ్వాన్స్ డెంటల్ సెంటర్ హాస్పిటల్ లో వైద్యము చేయించడమైనది. ఈ సందర్భంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు సుమారు రు.10,000లు విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించడానికి ముందుకు వచ్చిన పాస్ట్ ప్రెసిడెంట్ డా.మలిరెడ్డి రవికుమార్ రెడ్డి గారిని అభినందించారు. అలాగే విద్యార్థులకు వైద్యం చేయించడానికి అనుమతిచ్చిన ప్రణవాశ్రమ స్వామీజీ శ్రీశ్రీశ్రీ స్థైర్య చైతన్యానంద సరస్వతి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్స్ రావి శ్రీ హర్ష చౌదరి, డాక్టర్ మలిరెడ్డి రవికుమార్ రెడ్డి, కార్యదర్శి జి.కిరణ్ బాబు, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి.నరేష్, సభ్యులు ఎన్.వరప్రసాద్, బి.జ్యోతీశ్వరరావు, విద్యార్థులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ స్కూల్ కి జాతీయ స్థాయి అవార్డు..

● షైనింగ్ స్టార్ పై పేరెంట్స్ నమ్మకానికి నిదర్శనమే ఎక్సలెన్స్ అవార్డు..



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** శ్రీ సాయి షైనింగ్ స్టార్ విద్యా సంస్థపై పేరెంట్స్ కు ఉన్న అత్యున్నత నమ్మకానికి ఎక్సలెన్సీ అవార్డే నిదర్శనమని పాఠశాల ప్రిన్సిపాల్ & చైర్మన్ లింగమనేని స్రవంతీ జగదీష్ అన్నారు. బ్రెయిన్ ఫీడ్ టెక్ ఎక్స్ హైదరాబాద్ సంస్థ ప్రత్యేకంగా డిశంబర్ 6వ తేదీ హైదరాబాద్ లో హైటెక్స్ ప్రాంగణంలో నిర్వహించిన కాన్ఫరెన్స్ నందు జాతీయ స్థాయి ఉత్తమ విద్యా సంస్థగా స్కూల్ ఎక్సలెన్సీ పురస్కారం (2024-25) న్ని పాఠశాల ప్రిన్సిపల్ & చైర్మన్ లింగమనేని స్రవంతీ జగదీష్ కు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో, సరికొత్త విద్యా ప్రమాణాలతో, ప్రణాళికా బద్ధమైన అత్యుత్తమ శాస్త్రీయ బోధనా పద్ధతులతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దటమే ధ్యేయంగా నడపబడుతున్న విద్యా సంస్థ శ్రీ సాయి షైనింగ్ స్టార్ స్కూల్ జాతీయస్థాయిలో ఉత్తమ విద్యా సంస్థగా స్కూల్ ఎక్సలెన్సీ అవార్డు సాధించడం విద్యా సంస్థకు అత్యున్నత పురస్కారం లభించడంతో సంతోషంగా ఉందన్నారు. తమ పిల్లల విద్యా భవిష్యత్తు శ్రీ సాయి షైనింగ్ స్టార్ స్కూల్లో ఉన్నతంగా ఉంటుందని నమ్మిన తల్లిదండ్రులకు నమ్మకం ఈ అవార్డు ద్వారా మరోసారి నిరూపితమైనదని అన్నారు. అత్యుత్తమ ఫలితాల విజయ సాధనకు కష్టపడి కృషి చేస్తున్న బోధనా సిబ్బందికి, ఇష్టపడి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు, మా పాఠశాలపై అచంచలమైన నమ్మకమున్న తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ & చైర్మన్ లింగమనేని స్రవంతీ జగదీష్ ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

## వైభవముగా ముగిసిన సుబ్రహ్మణ్యేశ్వర షష్టి వేడుకలు..



**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం గౌరీ శంకర్ పురం లో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థానం ఉపాలయమైనటువంటి శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవస్థానం నందు వార్షిక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించిన సందర్భముగా శ్రీ స్వామి అమ్మవార్లను మేళతాళములతో గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంతముల యందు పుర ప్రజల సందర్శనార్థం గొప్ప ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీ కందుల వేణుగోపాలరావు గారు ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఈ క్రమంలో శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకొనుట వీలుకాని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నట్లు ఈ.ఓ. వేణుగోపాలరావు తెలియజేసినారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందజేసిన మున్సిపల్ కమిషనర్



**నందిగామ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** ప్రతి నెల 9వ తేదీన స్థానిక దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీల కొరకు ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల ప్రత్యేక మెడికల్ క్యాంపులో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు స్వచ్ఛందంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారమును అందజేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ చైర్మన్ గా తనకు బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వ విప్,ఎంఎల్ఏ తంగిరాల సౌమ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజులలో ఆసుపత్రిలో పలు సేవలు అందించేందుకు కృషి చేస్తామని నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్నెండేట్,కమిటీ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పలు విధాల ఉపయోగకరం రెవెన్యూ సదస్సులు

● టి. డి.పి.నేత గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం మేకావాని పాలెం పంచాయితీ లో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో భూమి కొనుగోలు, దాన విక్రయము, భాగ పంపిణీలు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులలో పేరు నమోదు చేసుకొనుట కొరకు ఈ సదస్సు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. అలాగే పట్టాదారుడు మరణించిన ఎడల వారి వారసులు రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకొనుట కొరకు ,వారసత్వపు ఆస్తిని భాగ పరిష్కారము ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవిన్యూ రికార్డుల్లో పేరు నమోదు చేసుకోన వచ్చునని, రెవిన్యూ రికార్డులలో పట్టాదారు పేరు తప్పులు ఉన్న ఎడల సరి చేసుకొనీ,పట్టా భూములు సెక్షన్ 22 ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్నచో వాటిని తొలగించుట కొరకు,సర్వే నెంబరు, సబ్ డివిజన్లో తప్పులు ఉన్నచో వాటి సవరణ చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష్యులు కుంచె దుర్గా ప్రసాద్ ,క్లస్టర్ ఇన్చార్జి తలారి సోమ శేఖర్ , పార్టీ ఇంచార్జి వాలిశెట్టి తిరుమల రావు ,డిప్యూటీ తహశీల్దార్ సత్య ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, జొన్నల పాండురంగారావు , కూనపరెడ్డి బాబు , సూర్యనారాయణ , ప్రసాద్ , రెవిన్యూ , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి మాత అవార్డు అందుకున్న డాక్టర్ చప్పిడి



**కాకినాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** చారిత్రాత్మక పద్మినిపురం పశ్చిమగోదావరి జిల్లా గణపవరంలో శ్రీ రుద్రరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఆర్ ఎస్ రాజు చంద్రావతి దం పతుల జయంతోత్సవ సభ ఆర్యవైశ్య వర్తక సంఘం భవనం నందు ఆర్ .వి ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పశ్చిమగోదావరి జిల్లా సహృదయమండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి బాల భాస్కర వెంకట వరప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కళలు సాహిత్య వైద్య మొదలైన రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన వారిని ప్రేమాభిమానములతో గోదావరి మాత అవార్డు పురస్కారాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని గత 27 సంవత్సరాల నుంచి ఈ అవార్డు ప్రధాన కార్యక్రమాలు ప్రస్తుతం వారి తల్లిదండ్రుల 95వ జయంతి సందర్భంగా ఇవ్వడం గర్వకారణం అన్నారు.కానూరి బద్రీనాథ్ మాట్లాడుతూ ఆర్ వి ఎస్ రాజు ఆత్మ తృప్తిగా మనస్సాక్షిగా ఏవైనా ఏ పనైనా చేస్తారని అలాగే ప్రతి ఒక్కరిని ఆదుకుంటారని తెలియజేశారు. కార్యక్రమంలో రాజమండ్రి నుంచి శ్రీమతి రమాదేవి లెక్చరర్ చిత్రలేఖన రంగం నుంచి తణుకు శాస్త్రి సాహసరంగా నుంచి శ్రీనివాస్ వర్మ ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత కానురి బద్రీనాథ్, గణపవరం ప్రముఖులు ఆర్యవైశ్య వర్తక సంఘ సభ్యులు అలయన్స్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అల్లై వనుం శ్రీనివాసరావు, బీసీ ఎంప్లాయిస్ తూర్పుగోదావరి అధ్యక్షులు శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృత స్థాయి తనిఖీలు



**కంకిపాడు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు మరియు గ్రామాలలో విద్యుత్ శాఖ డిపిఈ, ఈ ఈ కె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 45 టీములుగా విద్యుత్ శాఖ సిబ్బంది ఏర్పడి ప్రతి గ్రామంలోని అన్ని సర్వీసులను విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అధికంగా విద్యుత్ వినియోగించిన 165 సర్వీసులు గుర్తించి, సుమారు 570,000 లక్షల పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తీసుకున్న సర్వీస్ కు తగినట్టు విద్యుత్ వినియోగించుకోవాలి, ఇంటి సర్వీసును వ్యాపార అవసరాలకు వినియోగించుకూడదని సూచించారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని తెలిపారు, దొంగతనంగా విద్యుత్తు వినియోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుణదల ఈ ఈ పి హరిబాబు, కానూరు డిఈఈ బి నవీన్ కుమార్, కంకిపాడు ఏఈ అశోక్ కుమార్, గుణదల డివిజన్ డి ఈ ఈ మరియు ఏఈ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్వారంపూడి అక్రమాల వల్లే పోర్టు కార్మికులకు తీరని నష్టం

● నగర టీడీపీ నేతలు



**కాకినాడ, డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కోమరిగిరి లే అవుట్లో పేదల ఇళ్ల పట్టాల పంపిణీలో పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే ద్వా రంపూడి చంద్రశేఖర్ రెడ్డి అవినీతికి పాల్ప డ్డారని తెలుగుదేశం పార్టీ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, కార్యదర్శి తుమ్మల రమేష్ ఆరోపించారు. సోమవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లిపూడి వీరు మాట్లాడుతూ ఎగుమతి దిగుమతుల్లో ప్రథమ స్థానంలో ఉండి మంచి గుర్తింపు పొందిన కాకినాడ పోర్టుని గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ద్వారంపూడి అక్రమ సంపాదన కోసం బియ్యం, మాదకద్రవ్యాలు డ్రగ్స్, అక్రమ రవాణాకు అడ్డాగా మార్చేయడంతో నేడు కాకినాడ పోర్టుపై ఆధారపడిన 10 వేల కార్మికులు రోడ్డును పడే స్థితికి తీసుకు వచ్చిడని చెప్పారు. తమ నాయకుడు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) చేసిన అవినీతిపై పవన్ కళ్యాణ్ కి ఫిర్యాదు చేస్తానని ప్రెస్ మీట్లో మాట్లాడడని ద్వారంపూడి చేసిన అవినీతిని కూకటి వేలుతో పెకలించి కాకినాడ నుండి ద్వారంపూడిని తరిమి కొడతానని ఆనాడే చంద్రబాబు, పవన్లు చెప్పిన విషయం ద్వారంపూడి మరిచిపోయాడన్నారు. పవన్ను అసెంబ్లీ గేటు దాటనివ్వమని విమర్శించిన ద్వారంపూడి నేడు పవన్ కళ్యాణ్ గుమ్మం తొక్కే అర్హత లేదన్న విషయం గ్రహించాలని సూచించారు. అన్ని రోజులు ఒకేలా ఉండవని ద్వారంపూడి చెబుతున్నాడని, అది కరెక్టే నని రేపు చర్లపల్లి, రాజమండ్రి, అండమాన్ జైల్లో ఉంటాడో ఎవరు చెప్పలేరని వీరు పేర్కొన్నారు. తుమ్మల రమేష్ మాట్లాడుతూ కొమరిగిరి లేఔట్ కోసం 635 ఎకరాలు పేద ప్రజల ఇల్లు కోసం సేకరించి భూ యజమాని నుంచి 20 లక్షల కొనుగోలు చేశారన్నారు. ప్రభుత్వం నుండి 55 లక్షల రూపాయలు చొప్పున కొనుగోలు చేసే విధంగా తీసుకుని. భారీ ఎత్తున అవినీతికి ద్వారంపూడి పాల్పడ్డారన్నారు. అంతే కాకుండా కరోనా సమయంలో భూమిని ఫిల్లింగ్ చేసేందుకు మట్టిని అక్రమంగా తరలించి కోట్లాది రూపాయలు దోపిడీ చేశారన్నారు. టీడీఆర్ బాండ్ల వలన జారీలో పెద్ద ఎత్తున ద్వారంపూడి అవినీతికి పాల్పడ్డారన్నారు. త్వరలోనే మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చేసిన అవినీతిపై జైలుకి వెళ్లడం ఖాయమని వారు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే ద్వారపూడి అవినీతిపై బహిరంగ చర్చకి రావాలని రమేష్, వీరులు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గదుల సాయిబాబా, ఎండి తాజుద్దీన్, బచ్చుశేఖర్, చింతలపూడి రవి, బంగారు సత్యనారాయణ, కోడూరు కుమారస్వామి, అమలకంటి బలరాం తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ కు రూ.3లక్షలు విలువ చేసే పరికరాలు అందజేత

## అభినందనీయం: సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి



**కాకినాడ ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య సర్వజన ఆసుపత్రి ఆర్థో పెడిక్ విభాగాధిపతి డాక్టర్ ఎం.పీ.ఆర్. విఠల్ కృషి ఫలితంగా ఆపరేషన్ థియేటరుకు అవసరమైన సుమారు రూ.3మూడు లక్షల విలువ కలిగిన పరికరాలు, పనిముట్లు దాతల సాయంతో సమాకూర్చడం అభినందనీయం అని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె చాంబారులో దాతలు అందించిన పరికరాలు,పనిముట్లు పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతీ రోగి కుడా సకాలంలో వైద్య సేవలు పొంది సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి వెళ్ళడానికి ఇటువంటి విభాగాధిపతులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఆ దిశగా ఆర్థో పెడిక్ హెచ్.వో.డి, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.పీ.ఆర్ విఠల్ చేస్తున్న కృషి ఎనలేనిది అని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ విఠల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో నిర్వహి స్తున్న శస్త్ర చికిత్సల్లో ఎక్కువ సంఖ్య చికిత్సలు శరీర భాగంలో స్టెయిలెన్స్ స్టీల్ రాడ్లు అమర్చడం జరుగుంతుందని అందుకు అనుగుణంగా అధునాతన పరికరాల కోసం దాతలను సంప్రదించి సుమారు రూ.3లక్షలు విలువ చేసే పరికరాలు ఆర్థో పెడిక్ ఆపరేషన్ థియేటర్ కు సమాకూర్చ డంతో బాటు పీజీ వైద్యులకు ఉపయోగపడే పుస్తకాలను దాతలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి జిజిహెచ్ విశ్రాంత హెచ్ వో డి డాక్టర్ వెన్నా నాగేశ్వరరావు, తునికి చెందిన ఆర్ ఎం సి పూర్వపు వైద్య విద్యార్థి డాక్టర్ సతీష్ లు తమ ఔదార్యం కనబరిచి ముందుకు రావడంపై కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తూ ప్రోత్సాహం అందజేస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారికి కూడా ఈ సందర్భంగా డాక్టర్ విఠల్ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాగే దాతలు జిజిహెచ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేసి వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించెందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థో పెడిక్ వైద్యులు ఉన్నారు.

## శభాష్ తిరువూరు పోలీస్







**తిరువూరు,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** మైలవరం డివిజన్,తిరువూరు పోలీసు స్టేషన్ పరిధిలో బంగారు ఆభర ణాల దొంగతనం కేసులో నిందితురాలి అరెస్టు. దొంగతనం జరిగిన 24 గంటల వ్యవధిలో నిందితులను పట్టుకొని అరెస్టు చేసి, వారి వద్ద నుండి దొంగిలించబడిన మొత్తం పొత్తును రికవరీ చేయడం జరిగింది.నిందితుల వివరములు మరియు నేరం జరిగిన వివరములు తెలిపిన రూరల్ డీసీపీ , కె. యమ్ .మహేశ్వరరాజు. ది 07.12.2024 వ తేదీన మద్యాహ్నం 1.15 గంటల నుండి 1.45 గంటల మధ్య సమయములో తిరువూరు పట్టణంలోని మధిర రోడ్ నుండి పాత తిరువూరు ఆటో లో వెళ్ళుచున్న కంచి నవ్యశ్రీ అను వారు మరియు ఆమె బంధువులకు చెందిన బ్యాగ్లో నుండి అదే ఆటో లో ప్రయాణించిన నిందితులు బంగారపు ఆభరణాలు దొంగిలించగా ది 08.12.2024 వ తేదీన తిరువూరు పట్టణం శివారు ఆంధ్రా-తెలంగాణ బోర్డర్ చెక్ పోస్ట్ దగ్గరలో ఉన్న పశువుల సంత వద్ద నిందితులలో ఒక వ్యక్తిని పట్టుకొని ఆమె వద్ద నుండి దొంగిలించబడిన మొత్తం సొత్తును రికవరీ చేసి, సాయంత్రం 5.00 గంటలకు తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె .గిరిబాబు అరెస్టు చేసినట్లు పత్రికా సమావేశములో రూరల్ డీసీపీ . కె. యమ్.మహేశ్వరరాజు వెల్లడించారు.

**కేసు పూర్వాపరాలలోనికి వెళితే..** సిర్యాధి ఓణీల ఫంక్షన్ ది.08.12.2024వ తేదీన తిరువూరు లో ఉన్నందున భవానిపురం లో ఉన్న ఆమె మామయ్య ది. 07.12.2024వ తేదీన తిరువూరు వచ్చుటకు రెండు బ్యాగ్ లలో బట్టలు, బంగారు ఆభరణములు 1) రెండు నెక్లెస్లు, 2) రెండు జతల కమ్మలు, వాటి మాటీలు, 3) 2 చంద్రహారాలు, 4) ఒక బుట్టల జత, 5) ఒక బారు చైన్, దానికి ఉన్న వెంకటేశ్వరస్వామి లాకెట్, 6) 4 బంగారు గాజులు, 7) ఒక ఉంగరం లను ఒక బాక్స్ లో పెట్టి ఆ బాక్స్ ను ఒక బ్యాగ్ లో పెట్టి ఉదయం 11.45 గంటల సమయంలో భవానిపురం లో తిరువూరు బస్ ఎక్కి, మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో తిరువూరు పట్టణంలోని మధిర రోడ్ లో వారి వెంట తెచ్చుకున్న రెండు బ్యాగ్ లను తీసుకొని దిగి, అక్కడనుండి ఒక ఆటో మాట్లాడుకొని వారి ఇంటికి పాత తిరువూరు వెళ్ళుచుండగా వారితో పాటు బస్ దిగిన ఇద్దరు ఆడవారు అదే ఆటో లో ఎక్కి వారి పక్కన కూర్చొని రేగి చెట్టు సెంటర్ లో దిగివెళ్ళిపోయి నట్లు, పిర్యాధి ఇంటికి వెళ్ళి బ్యాగ్ లు ఓపెన్ చేసి చూడగా బ్యాగ్ లో పెట్టిన బంగారపు ఆభరణాలు ఉంచిన బాక్స్ కనిపిం చక పోయేసరికి వారితో ఆటో లో ప్రయాణించిన ఆడవారు బ్యాగ్ జీప్స్ తీసి బ్యాగ్ లోని బంగారపు ఆభరణాలు ఉన్న బాక్స్ ను దొంగిలించినారు అని గ్రహించి, జరిగిన విషయం నవ్యశ్రీ తల్లిదండ్రులకు చెప్పి, అదే రోజు అనగా ది.07.12.2024 వ తేదీన పిర్యాధి ఇచ్చిన రిపోర్ట్ పై ఎఫ్ఐఆర్ రిజిస్టర్.

**నిందితులు పట్టుబడిన వైనం.....** రాబడిన రహస్య సమాచారము మేరకు ది.08.12.2024వ తేదీన మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో తిరువూరు సి. ఐ , తిరువూరు యస్. ఐ ని, మరియు పి. సి లు 4374, 4161, డబ్ల్యూ పీసీ 4234 లను మరియు మద్యవర్తులను వెంటపెట్టుకొని తిరువూరు పట్టణం శివారు ఆంధ్రా-తెలంగాణ బార్డర్ చెక్ పోస్ట్ వద్దకు వెళ్ళి అనుమానం గా ఉన్న ఒక మహిళను అదుపులోని తీసుకొని విచారణ అనంతరం ఆమెను ఈ కేసులో ముద్దాయి గా నిర్ధారించి నిన్న సాయంత్రం 5.00 గంటలకు అరెస్ట్ చేసి, దొంగిలించబడిన మొత్తం సొత్తు 275 గ్రాముల బరువు గల బంగారు ఆదరణాలు %=౦%. 12,50,000/- ల విలువ గలవి 1) రెండు నెక్లెస్లు, 2) రెండు జతల కమ్మలు, వాటి మాటీలు, 3)2 చంద్రహారాలు, 4) ఒక బుట్టల జత, 5) ఒక రు చైన్, దానికి ఉన్న వెంకటేశ్వరస్వామి లాకెట్, 6) 4 బంగారు గాజులు, 7) ఒక ఉంగరం లను రికవరీ చేసినట్లు రూరల్ డీసీపీ , కె. యమ్ . మహేశ్వరరాజు వెల్లడించినారు.

**నిందితురాలు పూర్వాపరాలు.......** 'ఈ కేసులో నిందితురాలు మేకల లక్ష్మి, భర్త: వెంకటేష్, వయస్సు: 42 సంవత్సరాలు, కులము:తెలగ సాముల, సమ్మెటవారిగూడెం, హెచ్ /ఓ చింతలపూడి గ్రామం మండలం, ఏలూరు జిల్లా. ఆమెకు వివాహం అయి భార్య భర్త ఇరువురు పరువేరుగా దొంగతనాలు చేస్తున్నట్లు, అదే ఊరికే చెందిన మేకల సరోజనీ భర్త: రామకృష్ణ, వయస్సు సుమారు 50 సంవత్సరాలు తో కలిసి దొంగతనాలు చేస్తున్నట్లు, వీరు బస్ లలో వెళ్ళ పాసింజర్ల బ్యాగ్ లలో ఉన్న డబ్బు, బంగారు వస్తువులను దొంగతనాలు చేస్తూ సమానముగా పంచుకొని ఆ డబ్బులతో జల్సాలు చేస్తుంటారు. ది.07.12.2024 వతేదీన మేకల లక్ష్మి, మేకల సరోజనీ తిరువూరు వచ్చి అక్కడ నుండి చీమలపాడు వెళ్ళి అక్కడ విజయవాడ నుండి తిరువూరు వైపు వస్తున్న ఎక్స్ ప్రెస్ బస్ ఎక్కి బస్ లో పిర్యాదిని ఆమె పక్కన ఉన్న వారిని గమనించి వారితో పాటు తిరువూరు మధిర రోడ్ సెంటర్ దగ్గర బస్ దిగి పిర్యాది మాట్లాడుకున్న ఆటో లోనే ప్రయా ణించి, వారి బ్యాగ్ ఉప్స్ తీసి అందులో నుండి బంగారపు ఆదరణాలు ఉన్న బాక్సీ దొంగిలించినట్లు తెలిపినారు.

**నిందితురాలి పై గతంలో నమోదు కబడిన కేసులు...** 1) వి.ఎం.బంజర్ పోలీసు స్టేషన్ లో సి. ఆర్ .77/2023 యూ /యస్ 379 ఐపీసీ . 2) కల్లూరు పోలీసు స్టేషన్ లో సి. ఆర్. నెం . 76/2023 యూ /యస్ 379 ఆ ర్ /డబ్ల్యూ 511 ఐపీసీ . 3) విస్సన్నపేట పోలీసు స్టేషన్ లోసి. ఆర్ .No.115/2024 యూ /యస్ 379 ఐపీసీ . 4) చింతలపూడి పోలీసు స్టేషన్ లో సి. ఆర్ .నే .132/2022 యూ /యస్ 307 ఐపీసీ .

**అరెస్టు అయిన నిందితురాలి వివరములు:** 1) మేకల లక్ష్మి, భర్త: వెంకటేష్, వయస్సు. 42 సం.లు, కులం: తెలగపాముల, సమ్మెటవారిగూడెం, హెచ్ /ఓ చింతలపూడి గ్రామం & మండలం, ఏలూరు జిల్లా. ఈ కేసును 24 గంటల వ్యవధిలోపు ఛేదించి మొత్తం సొత్తును రికవరీ చేసి, నిందితులను అరెస్ట్ చేసిన ధర్యాప్తు అధికారి తిరువూరు సి ఐ , కె .గిరిబాబు, తిరువూరు పోలీసు స్టేషన్ యస్. ఐ -I కె .వి .జి .వి . సత్యనారాయణ, యస్. ఐ -1 వి . వెంకటరావు లను మరియు సిబ్బంది ని అభినందించినారు.

## మరోసారి జాతీయ స్థాయి ఉత్తమ విద్యాసంస్థ పురస్కారం పొందిన "విద్యావికాస్"

● టాప్ 25 స్టేట్ బోర్డ్ స్కూల్స్ లో ఒకటిగా స్థానం పొందిన విద్యావికాస్..

**గుడివాడ,డిసెంబర్ 9 (వార్తాప్రభ) :** బ్రెయిన్ ఫీడ్ ఈటి టెక్ ఎక్స్ హైదరాబాద్ వారి అత్యంత ప్రతిష్టాత్మకమైన ట్రైల్ బ్లేజర్ అవార్డ్ ను విద్యావికాస్ దక్కించుకున్నది. అలాగే ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బోర్డ్ స్కూల్స్ లో టాప్ 25 లో ఒకటిగా నిలిచింది. తెలంగాణ స్టేట్ హైదరాబాద్ లో హైటెక్స్ లో నిర్వహించిన ప్రత్యేక కాన్ఫరెన్స్ లో ఆంధ్రప్రదేశ్ యం.యల్.సి రామచంద్రారెడ్డి గారి చేతులమీదుగా రెండు అవార్డును అందుకున్న విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు.. ఈ సందర్భంగా విద్యావికాస్ ప్రాంగణంలో ఈ రోజు జరిగిన అభినందన సభలో విద్యావికాస్ ఫౌండర్ డైరెక్టర్ ముప్పాళ్ళ స-బ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఎనలేని కృషి ద్వారా నిర్విరామ నిబద్ధతతో చిన్నారులు నిరంతరం సాధించిన ఫలితాలు, తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం ప్రేరణ ప్రోత్సాహలతో మరోసారి జాతీయ స్థాయిలో అవార్డు పొందడం గర్వకారణమని అన్నారు. అలాగే డైరెక్టర్ తొమ్మినేని సాంబశివరావు మాట్లాడుతూ గత 33 సంవత్సరాలనుండి



గుడివాడలో ఉత్తమ విద్యా సంస్థగా పేరొంది తారతమ్యం బేధం లేకుండా సాధారణ విద్యార్థికి సైతం ప్రవేశం కల్పించి కార్పొరేట్ విద్యా సంస్థలకంటే మెరుగైన రీతిలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న కృషికి తార్కాణంగా విద్యావికాస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బోర్డ్ స్కూల్స్ టాప్ 25 స్కూల్స్ లో ఒకటిగా అత్యుత్తమ పురస్కారం పొందడం ఎంతో ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిలుగా పాల్గొన్న గుడ్లవల్లేరు జూనియర్ కాలేజి మాజీ ప్రిన్సిపాల్ నిమ్మగడ్డ కృష్ణారావు, లయన్స్ మాజీ గవర్నర్ కృష్ణా డిస్ట్రిక్ట్ యలమంచిలి పూర్ణచంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ తమ సహచరునిగా గుడ్లవల్లేరు డిగ్రీ కాలేజీ నందు 20 సంవత్సరాలు అత్యుత్తమ కామర్స్ అధ్యాపకునిగా అనుభవం గడించి 33 సంవత్సరాల క్రితం విద్యావికాస్ ను స్థాపించి ఎంతో మంది విద్యార్థులను సి.ఎ లుగా, బ్యాంక్ ఆఫీసర్ గా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహింపచేయడం తమకెంతో సంతోషదాయకం అని అన్నారు. విద్యావికాస్ ప్రైమరీ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, విద్యావికాస్ బ్లూమ్స్ ఇన్ ఛార్జ్ ఉమాదేవి, పలువురు ఉపాధ్యాయులు చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు ఈ సందర్భంగా ప్రసంగించి ప్రతిష్టాత్మకమైన అవార్డులను సాధించిన యాజమాన్యానికి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యావికాస్ బ్లూమ్స్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను మంత్రముగ్ధులను చేసాయి.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188